https: epaper.
prabhathasamacharam.com

# ప్రభాత సమాచారం

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ బుధవారం | 29 అక్టోబర్ 2025 | ■ 12 పేజీలు



## భక్తి శ్రద్ధలతో ఛట్ పూజలు



# తేమ తాకట్లు.. పత్తి రైతు కుదేలు

# సీసీఐ.. అంతే..!

- ■ ప్రైవేటు వైపే పత్తి రైతుల మొగ్గు..
- ■ కర్షకులపై కత్తికట్టిన వాతావరణం?
- ■ పత్తి విక్రయాలపై ప్రభావం ■ పడిపోతున్న ధరలతో ఆందోళన
- ■ సీసీఐ నిబంధనలకు దూరంగా తేమ శాతం
- ■ 8-12 శాతానికి మించి 13-20 మధ్య నమోదు
- ■ అదే సాకుతో కొనుగోళ్లకు సీసీఐ నిరాకరణ
- ■ ఇదే అదనుగా వ్యాపారులు అడ్డగోలుగా నిర్ణయం..
- ■ పెట్టుబడి వచ్చేలా లేదని ఆవేదన

**ఒకపక్క వాతావరణం.. మరోపక్క సీసీఐ నిబంధనలు పత్తి రైతుల కుత్తుకల మీద కత్తిలా మారాయి. కాలం కలిసి రాకున్నా.. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులకు అప్పో సప్పో చేసి.. పత్తి పండించిన రైతులకు తీరా సరుకు అమ్మబోతే తలలు పట్టుకునే పరిస్థితులు దాపురించాయి. గిట్టుబాటు ధర పలకక పెట్టిన పెట్టుబడులు కూడా రావేమోననే ఆవేదనలో కుంగిపోతున్నారు. మార్కెట్‌లో ధరలు చూసి ఆందోళనలు చేపట్టినా ఆదుకునేవారు లేక ఆందోళనలో 'మునిగి'పోతున్నారు.**

కనీసం ఎమ్మెస్పీ ధర కూడా దక్కే దిక్కులేక అయోమయానికి గురవుతున్నారు. ఈ ఏడాది ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వర్షాలు సాధారణం కంటే ఎక్కువగా పడ్డాయి. కాలం కకావికలం చేసినా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీగా పత్తి సాగు చేశారు. ఎండలు, వానల నుంచి పంటలను సంరక్షించుకుని పండించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఈసారి గతంతో పోలిస్తే పత్తి పంట భారీగానే దిగుబడి వచ్చింది. సీసీఐ మద్దతు ధర 8,110 రూపాయలతో కొనుగోలు చేస్తుంటే... ప్రైవేటు వ్యాపారులు 200 రూపాయల తక్కువతో కొనుగోలు చేస్తున్నారు. ఇక పత్తిలో తేమ పేరుతో 7 వేలలోపే ధరతో ఉంటున్న ఆరోపణలు ఉన్నాయి. అధికార యంత్రాంగం ఈ విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

11



11

# ముంచిన.. మొంథా

- ■ దంచికొట్టిన వానలు ■ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పలు చోట్ల భారీ వర్షం
- ■ తడిసిముద్దయిన పత్తి, వరి, సోయా, మొక్క జొన్న ■ నేడూ భారీ వర్ష సూచన
- ■ వాతావరణ శాఖ అలర్ట్ ■ నేడు ఆదిలాబాద్ జిల్లాలో పత్తి కొనుగోళ్లు బంద్

**అకాల వర్షాలు రైతుల ఉసురుతీస్తున్నాయి. ఆరుగాలం కష్టించి లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పండించిన పంటలు చేతికందే సమయంలో ప్రకృతి ఆగ్రహానికి గురై నీటి పాలవుతున్నాయి.** నిర్మల్ జిల్లా ముథోల్ నియోజకవర్గంలో గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి కోతకొచ్చిన పత్తి, వరి, సోయా, మొక్కజొన్న పంట నేలమట్టమై, వరి వెన్నులు నీటి పాలయ్యాయి. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరారు.

## ఆదిలాబాద్ జిల్లా వాసికి ఐపీఎస్ హోదా

### ప్రకటించిన కేంద్ర హోంశాఖ

కేంద్ర హెూంశాఖ నిన్న నలుగురు పోలీస్ అధికారు లకు ఐపీఎస్ హెూదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన వారిలో ఒకరు ఆదిలాబాద్ వాసి ఉన్నారు. ఆదిలా బాద్‌లోని ఓల్డ్ హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన శ్రీని వాస్ ప్రస్తుతం వరంగల్ కమిషనరేట్‌లో డీసీపీగా పని చేస్తున్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఆయన సెక్యూరిటీ విభాగంలో సైతం పని చేశారు.





# లొంగిపోయిన మరో అగ్రనేత

- ■ అజ్ఞాతం వీడిన బండి ప్రకాశ్..
- ■ 45 ఏళ్లుగా అడవిలోనే..
- ■ వివిధస్థాయిల్లో పని చేసిన బండి దాదా
- ■ ప్రభాత్ అనే పేరుతో ప్రెస్టమ్ ఇన్‌చార్జీగా బాధ్యతలు
- ■ ఆర్ఎస్‌యూ నుంచి సికాస కార్యదర్శిగా
- ■ కోల్‌బెల్ట్ నుంచి దండకారణ్యం వరకు
- ■ అనారోగ్యంతో లొంగుబాటు
- ■ 45ఏళ్ల ఉద్యమ ప్రస్థానానికి స్వస్తి..
- ■ జనజీవన స్రవంతిలోకి బండి ప్రకాశ్
- ■ 'బండి' స్వగ్రామం మందమర్రి

**ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టు పార్టీ అగ్రనేతలు ఒక్కొక్కరుగా లొంగుబాట పడుతున్నారు. మంగళవారం తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మావోయిస్టు అనుబంధ సింగరేణి కార్మిక సమాఖ్య నాయకుడు బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ అలియాస్ బండి దాదా డీజీపీ ఎదుట లొంగిపోయారు.** మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, నేషనల్ పార్క్ ఏరియా ఆర్గనైజర్‌గా కీలక బాధ్యతలు నిర్వహించిన ప్రకాష్ సుమారు 45 ఏళ్లుగా మావోయిస్టు పార్టీలో వివిధ హోదాల్లో పనిచేశారు. ఆపరేషన్ కగార్‌కుతోడు దండకారణ్యంలో ఉద్యమం బలహీనపడగా, 45 ఏళ్ల పోరుబాటను వీడి ఆయుధాలు పార్టీకి అప్పగించి, అనారోగ్య సమస్యలతో డీజీపీ సమక్షంలో లొంగిపోయారు. ఇది మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బేనని చెప్పవచ్చు.

12



## పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

- ■ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి
- ■ విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి
- ■ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

## పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలి

- ■ 20 శాతం తేమ ఉన్నా కొనాలని కేంద్రాన్ని కోరాం
- ■ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు
- ■ జిల్లా కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్





## పదో తరగతి విద్యార్థులపై
# ప్రత్యేక దృష్టి సారించాలి

- విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి
- ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
విద్యారంగాన్ని బలోపేతం చేస్తే ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మధ్యాహ్నం భోజనంలో పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించిందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకొని ఉన్నత చదువులు అభ్యసించాలని తెలిపారు. పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, విద్య బోధన నాణ్యత పై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి జాతీయ రహదారి విస్తరణలో ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించారు. జాతీయ రహదారి విస్తరణలో



భాగంగా ప్రభావిత గ్రామాలలో అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేసి, ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నాగారం గ్రామంలో
# గుడుంబా నిర్మూలన

**వేమనపల్లి, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలంలో గుడుంబా నిర్మూలన దిశగా గ్రామాల్లో చైతన్యం మొదలైంది మండలంలోని నాగారంలో మంగళవారం ఉదయం గ్రామంలోని ప్రజలంతా రాజకీయ పార్టీలకు అతీతంగా ఏకమై మా గ్రామంలో నేటి నుంచి గుడుంబా పూర్తిగా నిషేధిస్తున్నామని ఏకగ్రీవంగా తీర్మానం చేసుకొని ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. ఇక పైన నాగారంలో గుడుంబా తయారు చేయడం, అమ్మడం, తాగడం, రవాణా చేయడం వంటి వాటి పై పూర్తిగా నిషేధిస్తున్నామని ఇకపై గ్రామం నుండి ఎవరైనా గుడుంబా రవాణా చేసిన పట్టుకొని పోలీస్ సిబ్బందికి అప్పగిస్తామని గ్రామ ప్రజలంతా ఏకమై ప్రతిజ్ఞ చేశారు. మా గ్రామంలోని కుటుంబాలు గుడుంబా ద్వారా ఆర్థికంగా నష్టపోతున్నారని మానసికంగా కుటుంబం విచిన్నమవుతుందని, సమాజంలో గౌరవప్రదంగా బతికేందుకు గ్రామ ప్రజలంతా గుడుంబా నిర్మూలన లక్ష్యంగా ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి ఇకనుండి గ్రామంలో గుడుంబా నిషేధం అని ప్రతిజ్ఞ చేసి ప్రజలు పిలుపునిచ్చారు.

# గర్భిణి శ్రావణిని హత్య చేసిన నిందితులను శిక్షించాలి

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు నీలాదేవి..

**దహెగాం, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
దహెగాం మండలం గెర్రె గ్రామానికి చెందిన తలండి శ్రావణి అనే గర్భిణిని కులాంతర వివాహం చేసుకున్నదని హత్యం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని రాష్ట ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుమ్రం నీలాదేవి పోలీసులను ఆదేశించారు. నిండు గర్భిణీ అయిన శ్రావణిని గొడ్డలితో నరికి హత్య చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం గెర్రె గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబ సభుయలను పరామర్శించి హత్య సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. గిరిజన మహిళను, నిండు గర్భిణీని, పుట్టబోయే బిడ్డను హత్య చేసిన శివార్ల సత్తయయను, సహకరించిన వారందరిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. బాధిత కుటుంబానికి భరోసా కల్పిస్తూ నష్ట పరిహారం వెంటనే అందించాలని జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. హత్యలో పాల్గొన్న వారందరిని అరెస్టు చేసి కఠినంగా



శిక్షించాలని ఆదేశించారు. మహిళలపై రోజు రోజుకు దాడులు పెరిగి పోతున్నాయని నేటి ఆధునిక యుగంలో కుల దురహంకార హత్యలకు పాల్పడడం సభ్య సమాజం తలదించుకోవాల్సిన దుస్థితన్నారు. ఆమె వెంట డీఎస్పీ వాహిదుద్దీన్, ఎస్సై విక్రమ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రావణి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆదివాసీ కోయ సంక్షేమ సంఘం, అంబేద్కర్ సంఘం, కోలావార్ సంఘం, మహిళా సంఘాల సభ్యులు కమిషన్ సభ్యురాలిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అడెల్లి శ్రీ మహా పోచమ్మ ఆలయంలో మాల ధారణ

**సారంగాపూర్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**



మండలంలోని ప్రసిద్ధి చెందిన అడెల్లి శ్రీ మహా పోచమ్మ నూతన ఆలయ, విగ్రహ ప్రతిష్టాపన నవంబర్ 7 శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ సింగం భోజ గౌడ్, ఈఓ భూమయ్య తెలిపారు. ఈ సందర్భంగా వేదపండితులు చంద్రశేఖర్ శర్మ ఆద్వర్యంలో ఆలయంలో మంగళవారం భక్తులు దేవి దీక్ష మాలను స్వీకరించారు. ఆసక్తి గల భక్తులు రేపు బుధవారం కూడా దీక్షను తీసుకోవచ్చని వెల్లడించారు. నవంబర్ 3 సోమవారం నుండి 7 శుక్రవారం వరకు సహస్ర కలశాభిషేకం, శత చండీ యాగం, విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



## పత్తి పంట కొనుగోలు
# కేంద్రాల ఏర్పాటుకు చర్యలు


- రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు
- ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోళ్లు చేయాలి
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో పత్తి పంట కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోళ్లు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. సీసీఐ సంస్థ సమయానికి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల నుంచి పత్తి పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ సౌకర్యం కోసం అందుబాటులోకి తీసుకువచ్చిన కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు పత్తి అమ్మకానికి సంబంధించిన స్లాట్‌లను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. యాప్ వినియోగంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. రైతు వేదికల ద్వారా గ్రామాల్లో ఏవోలు, ఏఈవోలు రైతులకు కపాస్ కిసాన్ యాప్ వినియోగం గురించి స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని ఆదేశించారు. రైతులు తేమ శాతం కారణంగా నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని.. వారి పంటకు ఖచ్చితంగా మద్దతు ధర అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, కాటన్ పర్చేసింగ్ ఆఫీసర్స్ ఓం బూట్లే, ఈరన్న పాల్గొన్నారు.



# సీఎంఆర్ సరఫరా వేగవంతం చేయాలి

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సరఫరా ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ రాజార్షి షా అధికారులు, రైస్ మిల్లర్లకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో సీఎంఆర్ సరఫరా పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం.. సన్నబియ్యం మిల్లింగ్, సరఫరా పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయాలని సూచించారు. సివిల్ సప్లై కమిషనర్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం.. మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయకపోతే ఆర్ ఆర్ చట్టం కింద చర్యలు తప్పవని హెచ్చరించారు. 2023-24 సీజన్‌కు సంబంధించిన మిగిలిన నాన్ అకౌంటెడ్ మిల్లర్ల వద్ద ఉన్న సన్న బియ్యాన్ని తక్షణం సరఫరా చేయాలని ఆదేశించారు. డిసెంబర్ చివరి నాటికి వంద శాతం సరఫరా పూర్తి చేయలన్నారు. ప్రతి వారం మిల్లర్లు తమ



సరఫరా పురోగతిపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి నివేదికలు సమర్పించాలనీ ఆదేశించారు. బ్యాంకు రుణ సౌకర్యాల వినియోగంలో మిల్లర్లు తమ మిల్లింగ్ సామర్థ్యం, ఎఫ్సీఐ మార్గదర్శకాల మేరకే రుణాలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన అన్ని నిబంధనలను కచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ శ్యామల దేవి,జిల్లా సివిల్ సప్లై అధికారి నందిని, డిఎం సుధారాణి, అధికారులు, పలు రైస్ మిల్లర్ల సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం సాయంత్రం నిర్మల్ గ్రామీణ మండలం అనంతపెట్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన టెంట్, తదితర సౌకర్యాలను పరిశీలించారు. తప్పనిసరిగా సరిపడినన్ని గన్ని సంచులు, టార్పాలిన్లు, తేమ యంత్రాలు, తూకపు యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అందుబాటులో ఉన్న సామాగ్రికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు రైతులకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అన్ని రకాల రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. సరిపడినంత మంది సిబ్బంది ప్రతిరోజూ కొనుగోలు కేంద్రం వద్ద అందుబాటులో ఉండాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల వివరాలు, మద్దతు ధర, టోల్ ఫ్రీ నంబర్, తదితర వివరాలు రైతులకు తెలిసేలా బ్యానర్లను ప్రదర్శించాలని చెప్పారు. రైతులతో ప్రతి రైతు తమ ధాన్యాన్ని ప్రభుత్వానికి మాత్రమే అమ్మాలని సూచించారు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని చెప్పారు. ప్రైవేటు వ్యక్తులను నమ్మి మోసపోవద్దని చెప్పారు. తప్పనిసరిగా తమ ధాన్యాన్ని శుభ్రపరచిన తర్వాతనే ధాన్యాన్ని అమ్ముకోవాలని తెలిపారు. దీని ద్వారా రైతులకు అధిక ధర లభిస్తుందని అ ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసిల్దార్ ప్రభాకర్, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# మంత్రిని కలిసిన నిర్మల్ నేతలు

**నిర్మల్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో సోయపంట పునుగులను వెంటనే ప్రారంభించాలని కోరుతూ డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమారెడ్డి మంగళవారం జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావును విన్నవించారు. పంటను తొందరగా కొనుగోలు చేసేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీ హరిరావు తీసుకువెళ్లారని తెలిపారు. వెంటనే స్పందించి కొనుగోళ్లు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. సోయాబీన్ పంటకు ప్రభుత్వం క్వింటాలుకు రూ.5,328 చొప్పున మద్దతు ధరను ప్రకటించిందని అన్నారు.

# ఖానాపూర్ అడవిలో పులి దాడి

## భయంతో చెట్లు ఎక్కిన స్థానికులు

**ఖానాపూర్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ పెంబి రాజూరా అటవీ ప్రాంతంలో పెద్ద పులి స్థానికులపై దాడికి పాల్పడింది. ఈ సంఘటనతో భయాందోళనకు గురైన స్థానికులు ప్రాణభయంతో చెట్లు ఎక్కి సురక్షిత ప్రాంతాలకు చేరుకున్నారు. అటవీ అధికారులు పులి సంచారాన్ని అదుపులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో తీవ్ర భయాందోళన నెలకొంది. సమీప గ్రామస్తులు ఎవరూ అటవీ ప్రాంతంలోకి వెళ్లవద్దని, అదే విధంగా పులి కనిపిస్తే సమాచారం ఇవ్వాలన్నారు.

# కలెక్టర్ కలిసిన నూతన ఎంపీడీవోలు

■ ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలి
■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..



**నిర్మల్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

గ్రూప్-1 పరీక్షలో అర్హత సాధించి, ఇటీవలి జిల్లాలోని నాలుగు మండలాలకు కేటాయించబడిన నలుగురు ఎంపీడీవోలు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను సోమవారం (27.10.2025) రాత్రి, వారి కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీడీవో విధులు, బాధ్యతలు గురించి వివరించారు. క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న పథకాలన్నీ అర్హులైన పేదలందరికీ అందేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. కష్టపడి పని చేస్తూ, విధి నిర్వహణలో మంచి పేరు తెచ్చుకోవాలని, ఉద్యోగ జీవితంలో భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో

# బాధ్యతగా వ్యవహరించాలి

■ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
■ నిబద్ధతో పని చేస్తే సమాజంలో మంచి గుర్తింపు
■ విజిలెన్స్ వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

**మంచిర్యాల, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కేంద్ర విజిలెన్స్ కమిషన్ నిర్వహిస్తున్న విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో విజిలెన్స్ వారోత్సవాల సంబంధిత గోడ ప్రతులను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ నుండి నవంబర్ 2వ తేదీ వరకు నిర్వహించనున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉండాలని, బాధ్యతగా పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. నిబద్ధతతో పని చేస్తూ అవినీతి, అక్రమాల నిర్మూలనలో భాగ స్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సి బ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జనన బరువు ఆధారంగా

# శిశు మరణాల విశ్లేషణ చేయాలి

## ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో పని చేయాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా

**ఆదిలాబాద్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో నవజాత శిశు మరణాలను తగ్గించే దిశగా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన ఆరోగ్య శాఖ, వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. బిబి నగర్ ఎయిమ్స్ ప్రొఫెసర్ తనిగై నాధన్ జిల్లాలో గత నెలలో నమోదైన శిశు మరణాల గణాంకాలు, జనన బరువు ప్రకారం విభజన, సంబంధిత గ్రామాలు, తల్లుల ఆరోగ్య వివరాలు, తీసుకున్న చర్యలు తదితర అంశాలను వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. జిల్లాలో నమోదైన నవజాత శిశు మరణాలపై సమగ్రంగా విశ్లేషణ చేయాలని సూచించారు. ఐ సి ఎం ఆర్ సంకల్ప్ లో భాగంగా నవజాత శిశువుల మరణాల సంఖ్య 10 కంటే తక్కువ రావాలని, ముఖ్యంగా జనన బరువు ఆధారంగా శిశు మరణాల సంఖ్యను విభజించి కారణాలను గుర్తించాలని సూచించారు. తల్లుల పోషకాహారం లోపం, గర్భధారణ సమయంలో వైద్య పరీక్షలు చేయించుకోకపోవడం, అనారోగ్య పరిస్థితుల్లో సమయానికి వైద్యసేవలు అందకపోవడం వంటి కారణాల వల్ల తక్కువ బరువుతో పుట్టిన శిశువుల సంఖ్య పెరుగుతోందని అన్నారు. వైద్య, శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పీహెచ్‌సీ, సబ్‌సెంటర్ స్థాయిలో తల్లుల ఆరోగ్య స్థితి, హీమోగ్లోబిన్ స్థాయి, ఆహారపు అలవాట్లు, ఐరన్ ఫోలిక్ యాసిడ్ వాడకం, పోషకాహార పంపిణీ వంటి అంశాలను సమీక్షించి రిస్క్ కేసుల జాబితా తయారు చేయాలని సూచించారు. ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో ప్రతి గర్భిణీ తల్లిని గుర్తించి, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం, సరైన పోషకాహారం అందించడంలో చురుకుగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా వైద్యాధికారి డా. రాథోడ్ నరేందర్, రిమ్స్ డైరెక్టర్ డా. జైసింగ్ రాథోడ్, వైద్యులు అనంత్ రావ్, ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకాంక్షిత బ్లాక్‌లో చేపట్టిన పనులపై పురోగతి సాధించాలి



■ కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

ఆకాంక్షిత బ్లాక్‌లోభాగంగా జిల్లాలోని తిర్యాణి మండలంలో చేపట్టిన పనులపై పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి తిర్యాణి మండలంలో చేపట్టిన కార్యక్రమాలపై విద్య, వైద్య, శిశు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆకాంక్షిత బ్లాక్ లో భాగంగా తిర్యాణి మండలంలో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని, కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ కార్యదర్శి పనుల పురోగతిపై పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతులు, కంప్యూటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను రోగులతో పాటు వచ్చే వారి కోసం వెయిటింగ్ గదుల నిర్మాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరికరాలు, ఆరోగ్య కార్యకర్తలకు ట్యాబులు పంపిణీ, సిద్ధమైన నీరు అందించేందుకు ఆర్. ఓ. ప్లాంట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతులు, నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్యత శిక్షణ అందించడం, వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మండలంలో చేపట్టవలసిన పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, ముఖ్య ప్రణాళిక అధికారి వాసుదేవరెడ్డి, విద్యాశాఖ ప్రణాళిక సమన్వయకర్త ఆబిద్ అలీ, తిర్యాణి మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్లేష్, పంచాయతీరాజ్, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విజిలెన్స్ అవగాహన వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

**నిర్మల్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలకు సంబంధించి గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 27 వ తేదీ నుంచి, నవంబర్ రెండవ తేదీ వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా విజిలెన్స్ ప్రాముఖ్యతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ గోడప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో విజిలెన్స్ ఇన్స్ పెక్టర్ రవీందర్ సంతోషం, అసిస్టెంట్ జియాలజిస్ట్ వెంకట్ రెడ్డి లు పాల్గొన్నారు.

## పత్తి తేమ ఆరాకే సీసీఐకి తీసుకెళ్లాలి

### మండల వ్యవసాయాధికారి సుధాకర్


**భీమారం, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
మండలంలో పత్తి సాగు చేసిన రైతులు ఏరిన పత్తిలో తేమ శాతం ప్రభుత్వ నిబంధనల మేరకు ఆరిన తర్వాతే సీసీఐకి తీసుకెళ్లాలని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ కోరారు. మంగళ వారం మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద రైతులకు కపాస్ కిసాన్ యాప్ ద్వారా పత్తి అమ్మకాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పత్తిలో తేమ శాతం 8-12 శాతం ఉన్న పత్తిని మాత్రమే అమ్మడానికి సీసీఐకి తీసుకెళ్లాలన్నారు. 12 శాతం మించితే నిబంధనల మేరకు కొనుగోలు చేయరన్నారు.

**నేరుగా స్లాట్ బుకింగ్...**
ప్రభుత్వం తీసుకొచ్చిన కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని ఏఓ అత్తె సుధాకర్ రైతులకు సూచించారు. రైతులు వారి మొబైల్ ఫోన్ల సహాయంతో పత్తి అమ్మేందుకు స్వయంగా స్లాట్ బుకింగ్ ఎలా చేసుకునేలా అవగాహన కల్పించారు. రైతులు వాడకంలో లేని మొబైల్ నంబర్లను కపాస్ కిసాన్ యాప్ వాడేందుకు తక్షణమే సవరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అరుణ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.



# బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా గాండ్ల సత్యనారాయణ

**లక్షెట్టిపేట, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నుకున్న గాండ్ల సత్యనారాయణను జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. కక్షిదారులకు సేవలందించే క్రమంలో బార్ అసోసియేషన్ మార్గదర్శకంగా ఉండాలన్నారు. పెండింగ్ కేసులను వీలైనంత మేరకు న్యాయవాదులు రాజీ మార్గం ద్వారా పరిష్కారమయ్యేలా కృషి చేయాలని సూచించారు. కాగా, గత బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కొమిరెడ్డి సత్తన్నకు, గాండ్ల సత్యనారాయణకు సమాన ఓట్లు పోల్ కావడంతో నిబంధనల మేరకు ఆరు నెలల చొప్పున పదవీ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. దాంట్లో భాగంగానే గాండ్ల సత్యనారాయణ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేశారని తెలిపారు. నూతన అధ్యక్షునిగా



ఎన్నికైన సత్యనారాయణ తనకు సహకరించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ ఆదర్శంగా ఉండేలా తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ అజయ్ కుమార్, మాజీ అధ్యక్షులు కొమిరెడ్డి సత్తన్న, ఎలక్షన్ కమిషనర్ గోవిందరావు, ఏజీపీ బి సంతోష్, వైస్ ప్రెసిడెంట్ నలినీకాంత్, జనరల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్, జాయింట్ సెక్రెటరీ సత్యగౌడ్, రాజేశ్వంరావు, భూమారెడ్డి, సురేందర్, శ్రీధర్, కిరణ్ కుమార్, రవీందర్, రవికుమార్, పద్మ, రహమతుల్లా, రాజేశ్వర్, సదాశివ్, శివశంకర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతంగా వైద్య, నర్సింగ్ కళాశాలల నిర్మాణ పనులు

- ప్రణాళికాబద్ధంగా వైద్య కళాశాల పనులు
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..



**నిర్మల్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలో వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు పకడ్బందీగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో, ఆర్అండ్బీ శాఖ పరిధిలో జరుగుతున్న ఈ పనులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. మొత్తం 25 ఎకరాల విస్తీర్ణంలో కళాశాల భవనాలు, రహదారులు, ఇతర మౌలిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. కళాశాల ప్రధాన భవనం, రోడ్డు నిర్మాణం, బాలక, బాలికల వసతి గృహాలు, ప్రిన్సిపల్, సూపరింటెండెంట్ వసతి గృహాలు, అతిథి గృహం, ఇతర విభాగాల పనులు ప్రస్తుతం ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించేందుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడానికి, అన్ని సదుపాయాలతో కూడిన ఆధునిక కళాశాలను రూపుదిద్దుతున్నామని జిల్లా కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.



## సదరం శిబిరాన్ని పారదర్శకంగా నిర్వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
దివ్యాంగుల ధ్రువపత్రం పునరుద్ధరణ, నూతన ధ్రువపత్రాల కొరకు జిల్లాలో చేపట్టిన సదరం శిబిరాలను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న సదరం శిబిరాన్ని సందర్శించి అభ్యర్థులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగులకు ధ్రువపత్రాలు అందించేందుకు సదరం శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, అర్హత కలిగిన దివ్యాంగులకు ధ్రువపత్రాలు జారీ చేయడంలో పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు. అంగవైకల్య నిర్ధారణ పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని, శిబిరానికి వచ్చే దివ్యాంగులు, సహాయకుల కొరకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అర్హతలు కలిగిన వారందరికీ సదరం ధృవీకరణ పత్రాలు అందజేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మోటార్ల చోరీ

## ఆందోళన చెందుతున్న అన్నదాతలు

**మామడ, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పొన్కల్ గ్రామం శివారులోని పంటచేనుల నుంచి వరుసగా మోటార్లు చోరీకి గురవుతుండడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. జంగం రాజన్న అనే రైతు శనివారం పసుపు పంటకు నిరంధించి ఆదివారం ఉదయం వచ్చి చూసేసరికి మోటార్ కనిపించకపోవడంతో ఆందోళన చెందాడు. దీనిని రెండు రోజుల క్రితమే మరమ్మత్తు చేయించానని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా మోటార్లను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించడంతో అన్నదాతలు అయోమయంలో పడుతున్నారు. అసలే అప్పులు చేసి పంటలు సాగు చేస్తున్నామని, ఈ మోటార్ స్థానంలో వేరే మోటర్ కొనాలంటే అప్పు మరింత పెరుగుతుందని, పంటలు అమ్మితే మిగిలేది శూన్యమేనని రైతులు దిగులు చెందుతున్నారు. మోటారు విలువ సుమారు రూ. 40 వేల వరకు ఉంటుందన్నారు. గ్రామాలకు వచ్చే కొత్త వ్యక్తుల నుంచి ఆధార్ కార్డులను సేకరించాలని రైతులు కోరుతున్నారు. మరో పక్క పొలాల్లోని ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని కాపర్ను దొంగిలిస్తున్నారు.

# పెన్షన్ కోసం లబ్ధిదారుల ఇబ్బందులు

- అద్దె భవనంతో లబ్ధిదారులకు తప్పని తిప్పలు..
- పోస్ట్ ఆఫీస్ ద్వారా మంజూరు చేయాలని వినతి

**బెజ్జూర్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ అద్దె భవనం ఇరుకుగా ఉండడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. పెన్షన్ పంపిణీ చేసే ప్రాంతంలో అద్దె భవనం ఇరుకుగా ఉండడంతో పెన్షన్ కోసం వచ్చిన వృద్ధులు, ఒంటరి మహిళలు, వికలాంగులు ఇబ్బందులు పడుతున్నామని తెలుపుతున్నారు. కూర్చోవడానికి స్థలం లేకపోవడంతో వృద్ధులు రోడ్లపై కూర్చవలసిన పరిస్థితిగా మారిందని తెలుపుతున్నారు. పెన్షన్ కోసం వచ్చిన సమయంలో గంటల తరబడి నిలబడాల్సిన పరిస్థితిగా మారిందని తెలుపుతున్నారు. మండల కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ భవ



నం మంజూరు చేయాలని పెన్షన్ లబ్ధిదారులు కోరుతున్నారు, పెన్షన్ పంపిణీ చేసే సమయాల్లో గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో పెన్షన్ అందించాలని కోరుతున్నారు. వృద్ధులు, వికలాంగులు నడవలేని పరిస్థితిలో ఉన్న వారి నిలబద్దకే వెళ్లి పెన్షన్ అందించేలా చూడాలని కోరుతున్నారు.

## శాన్విక కుటుంబానికి అండగా ఉంటాం

### ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**నర్సాపూర్ (జి), అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
నర్సాపూర్ (జి) గ్రామానికి చెందిన శాన్విక ప్రమాదవశాత్తు పప్పులో పడి, హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. సోమవారం రాత్రి చిన్నారిని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. నిరుపేద కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## కుక్కల దాడిలో వృద్ధురాలికి గాయాలు

**మంచిర్యాల, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
ఊర కుక్కలు దాడి చేసిన ఘటనలో ఓ వృద్ధురాలికి తీవ్ర గాయమైన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 31 వ వార్డులో మంగళవారం పాలు విక్రయించేందుకు వచ్చిన వృద్ధురాలిపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. వృద్ధురాలి కాలు భాగంలో కరవడంతో తొడ భాగంలో కూడా తీవ్ర గాయం అయింది. దీంతో వృద్ధురాలిని స్థానికుల సహాయం తో ఎటు నడవలేని పరిస్థితిలో కుర్చీలో కూర్చుండబెట్టి వృద్ధురాలిని 108 వాహనంలో బెల్లంపల్లి ఆసుపత్రికి తరలించారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు





- జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు
- అవసరమైన చోట్ల విద్యుత్ దీపాలు ఏర్పాటు
- జాతీయ రహదారులపై లైటింగ్, సూచిక బోర్డులు
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌లతో కలిసి పోలీస్, రెవెన్యూ, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ పై పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ ఎత్తు గల బీమ్‌లు, తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారుల సంస్థ అధికారులు హైదరాబాదు-కరీంనగర్-చంద్రాపూర్ రహదారిపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, బాసర-లక్షెట్టిపేట్ రహదారిపై ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటున్నందున భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలపై చర్యలు తీసుకోవాలని, టోల్‌గేట్ వద్ద నిలిపి వున్న వాహనాలను తక్షణమే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు అధికారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు సెల్లార్ స్థలాలు కేవలం పార్కింగ్ కోసం మాత్రమే ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని, నాళాలపై అనధికార నిర్మాణాలను వెంటనే తొలగించాలనీ, సంబంధిత భవన యజమానులకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు. జాతీయ రహదారి 363 పక్కన ఉన్న అక్రమ హోటళ్లు, వ్యాపార కార్యకలాపాలను వెంటనే తొలగించాలని, విద్యుత్ శాఖ అధికారులు రహదారుల మధ్య ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని, మిషన్ భాగీరథ పైప్‌లైన్లు రహదారి అంచుల్లో పాతే ముందు ఆర్ అండ బి శాఖ అనుమతి తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కేజ్ వీల్స్, ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపి వేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. కూరగాయల వ్యాపారులు రోడ్లపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాన్ని గుర్తించి ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శ్రీరాంపూర్ బస్ స్టాండ్ వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు బస్ స్టాండ్ వెనుక భాగానికి మార్చాలని, బస్ స్టాండ్‌కు సంబంధించిన అటవీ అనుమతి ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. మందమర్రి వంతెన వద్ద కూరగాయల వ్యాపారులు ఆక్రమించిన ప్రదేశాలను క్లియర్ చేయాలని, హైవేలకు వెళ్లే రహదారులపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి మండల, గ్రామాల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థులు, డ్రైవర్లు, ప్రజలను రోడ్డు భద్రత నియమాలపై చైతన్య పరచాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో లైసెన్సులు రద్దు అయిన వివరాలు, పరిమితికి మించి లోడింగ్ చేసి తనిఖీలలో పట్టుబడిన వాహనాల వివరాలను ప్రతి వారం ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు



- రోడ్లు, మురికి కాలువల్లో చెత్త వేస్తే జరిమానా
- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి
- జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు

**తాండూర్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని పంచాయతీ అధికారులు, కార్యదర్శులు విధుల్లో అలసత్వం వహిస్తూ పారిశుధ్యంపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు హెచ్చరించారు. మంగళవారం తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఐబీతో పాటు పలు కాలనీల్లో పర్యటించిన డీపీవో పలు విధుల్లో పేరుకుపోయిన చెత్త అపరిశుభ్రమైన వాతావరణాన్ని గమనించి అసంతృప్తి వ్యక్తం చేసారు. చెత్త రోడ్లపై వేసిన పలు దుకాణాల యజమానులకు జరిమానాలు విధించారు. చెత్త రోడ్లపై వేయద్దని వారికి సూచనలు చేశారు. మురుగు కాలువలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతిరోజు పారిశుధ్య పనులు చేపట్టాలని, పరిశుభ్రమైన నీటిని ప్రజలకు అందించాలని, చెత్తను బయట వేసే దుకాణదారులను గుర్తించి వెంటనే వారికి నోటీసులు జారీ చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించడం జరిగింది. అనంతరం సుబద్ర కాలనీలో ఉర్దూ స్కూల్, అంగన్వాడీ కేంద్రం, ఎంపీపీఎస్ పాఠశాలను తనిఖీ చేసి ఎంపీడీవో కార్యాలయంను సందర్శించారు. డీపీవో వెంట ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో అనిల్ కుమార్, కార్యదర్శి దొండ దివాకర్ ఉన్నారు.



ఆర్జీయుకేటీ బాసర-మ్యాడ్ సైంటిస్ట్ ఏఐ

## అవగాహన ఒప్పందం

**ముథోల్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

బాసర ఆర్జీయుకేటి విద్యార్థుల్లో కృత్రిమ మేధస్సు నైపుణ్యాలను పెంపొందించేందుకు, విశ్వవిద్యాలయం హైదరాబాద్‌కు చెందిన మ్యాడ్ సైంటిస్ట్ ఎ.ఐ. సంస్థతో అంతర్జాల అవగాహన ఒప్పందం కుదుర్చు కుంది. ఉపకులపతి ప్రొ.గోవర్ధన్ మాట్లాడుతూ.. ఈ ఒప్పందం విద్యార్థుల ఆచరణాత్మక జ్ఞానాన్ని పెంపొందించి, ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలకు దోహదం చేస్తుందన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

**ముథోల్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

ముథోల్ మండలంలోనిఎడ్ బిడ్ గ్రామానికి చెందిన సాయి మోహన్ రెడ్డి అనే రైతుకు చెందిన ఎద్దు మంగళవారం విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది. వ్యవసాయ చేనులో ఎద్దు మేసుకుంటూ వెళ్లి విద్యుత్ ట్రాన్స్ఫర్ కు తగిలి విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందింది. దీని విలువ సుమారు రూ.60 వేల వరకు ఉంటుందని బాధిత రైతు తెలిపారు. సంఘటన స్థలాన్ని విద్యుత్, పశువైద్య ధికారులు పరిశీలించారు.



## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ప్రచారంలో ఎమ్మెల్యే ఏలేటి



**నిర్మల్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని శ్రీనగర్ కాలనీలో గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కమలం పువ్వు గుర్తుపై ఓటువేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అలవికాని బూటకపు హామీలు ఇచ్చి గద్దెనెక్కి 2 సంవత్సరాలు గడుస్తున్నా, హామీల అమలులో వైఫల్యం చెందారని మండిపడ్డారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి, అరాచకాలు, కుంభకోణాలు పెరిగిపోయాయని, మంత్రులకు ముఖ్యమంత్రికి కమీషన్లు, అవినీతి మీద ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమం పట్ల లేదని ఎద్దేవా చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటూ దేశాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతూ, మోదీ నాయకత్వంలో ప్రపంచంలో ఒక బలమైన ఆర్థిక శక్తిగా ఏర్పడిందని అన్నారు. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపిస్తే బీజేపీ తరపున మరో ప్రజా గొంతుకగా మాకు బలం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 48 పశువులు పట్టివేత



**బెజ్జూర్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

పశువులను అక్రమంగా తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తరుణంలోనే బెజ్జూరు మండలంలోని ప్రాణహిత నది పరిసర ప్రాంతాల్లో 48 పశువులను మంగళవారం పట్టుకున్నట్లు బెజ్జూర్ ఎస్సై సర్దాజ్ పాషా తెలిపారు. బెజ్జూరు మండలం ఇప్పలగూడ ప్రాంతం నుండి ఇప్పలగూడ గ్రామానికి చెందిన పెగడపల్లి సురేష్, తగరం ఆనందరావులో మహారాష్ట్ర నుంచి పశువులను తక్కువ ధరలకు కొనుగోలు చేసి హైదరాబాద్ కి అక్రమంగా తరలిస్తుండగా, ఇప్పలగూడ ప్రాంతంలో పట్టుకున్నట్లు తెలిపారు. ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సర్దాజ్ పాషా తెలిపారు.

## భరోసా టీం ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన

**రెబ్బెన, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

మంగళవారం రెబ్బన మండలం తక్కలపల్లె, వాంకిడి మండలం ఇందిరానగర్ గ్రామాల్లో భరోసా టీం ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. భరోసా ఇంచార్జ్ డబ్ల్యూఎస్ఐ తిరుమల మాట్లాడుతూ, బాధితులకు భరోసా సెంటర్లు రక్షణ, న్యాయం అందిస్తాయని తెలిపారు. పోక్సో చట్టం, బాల్యవివాహ నిరోధక చట్టం, మహిళా భద్రత అంశాలపై వివరణ ఇచ్చారు. సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా
# కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ కుమురం మాంతయ్య, కాగజ్ నగర్, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సుద్దాల దేవయ్య, కుడ్మెత విశ్వనాథ్ లతో జిల్లా వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా, ప్రాథమిక సహకార, గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుకు 40 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా కొనుగోలు కేంద్రాలలో రైతుల కొరకు త్రాగునీరు, నీడ కనీస మౌలిక వసతులు, టార్పాలిన్ కవర్లు, గన్ని సంచులు, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు అందుబాటులో ఉండాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను ఎత్తు ప్రదేశంలో ఉండేలా చూసుకోవాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆరిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. పత్తి కొనుగోలులో ఈసారి కపాస్ కిసాన్ యాప్ ద్వారా పత్తి కొనుగోళ్లు జరుగుతున్నందున ప్రతి రైతుకు అవగాహన కల్పించాలని, రైతుల వివరాలను యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో కొనుగోలు ప్రక్రియ జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ ఈ సంవత్సరం యూరియా కొరత ఉన్నప్పటికీ వ్యవసాయ అధికారులు సమన్వయంతో వ్యవహరించి రైతులకు యూరియా సకాలంలో అందించడం అభినందనీయమని తెలిపారు. ఇదే స్ఫూర్తితో వరి ధాన్యం, పత్తి కొనుగోలులో క్రియాశీలకంగా వ్యవహరించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పని చేయాలని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గంలోని కౌటాలలో 1, దహేగాంలో 1 వరి కొనుగోలు కేంద్రాలు అదనంగా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్, డిప్యూటీ కలెక్టర్ జాస్తిన్ జోల్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇళ్ల కోసం
# కొలంగూడ వాసుల ఆవేదన

**ఆదిలాబాద్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా మచ్చాపూర్ గ్రామ పంచాయతీలోని కొలంగూడ గ్రామానికి చెందిన ప్రజలు, తాము అర్హత కలిగి ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం లేదని జిల్లా పాలనాధికారి రాజర్షి షాను కలిసి తమ సమస్యను వివరించారు. గ్రామస్థుల వినతి మేరకు, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రతాప్ రాథోడ్, టెకం లక్ష్మణ్, టెకం శ్యామ్ రావ్, ఆత్రం లేతిరామ్, మాడావి జంగు, మాడావి నాగు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బజరంగ్ దళ్ పట్టణ ప్రముఖ్‌గా కపిల్

**నిర్మల్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి కృష్ణ, మంగళవారం నిర్మల్ పట్టణ బజరంగ్ దళ్ ప్రముఖ్ గా మహూరం కపిల్ కుమార్ ను నియమించారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం బజరంగ్ దళ్ ఆవిర్భవించిందని, ప్రతి గ్రామానికి కార్యకర్త అవసరమని ఆయన తెలిపారు. పేద, ధనిక, అగ్ర వర్ణాల భేదం లేకుండా హిందువులంతా సంఘటిం కావాలన్నారు.

# కార్మికులకు మెరుగైన వైద్య సేవలందించాలి

**మందమర్రి, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
కార్మికులు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ కోరారు. ఏరియాలోని కేకే డిస్పెన్సరీని మంగళవారం సందర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగులకు వైద్య సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఆసుపత్రి ఆవరణంలో పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఐఈడి ఎస్సి కిరణ్‌కుమార్, ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



### టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి

**మంచిర్యాల, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
ఉద్యోగుల సమస్యల పరి ష్కారానికి కృషిచేస్తానని టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి అన్నారు. మంగళవారం నాంపెల్లిలో కేంద్రం సంఘం అద్యక్షుడు మారం జగదీశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎన్‌జీవో సభ్యత్వ నమో దును మంచిర్యాల జిల్లాలో డిసెంబర్ వరకు పూర్తి చేస్తామన్నారు. ఉద్యో గుల సమస్యలైన సీపీఎస్ వి?ధానాన్ని పాత పెన్షన్ విదానం రావడానికి ప్ర ణాళిక తయారు, డీఏలను త్వరగా ఇప్పించేందుకు, జిల్లా టీఎన్‌జీవో హౌజింగ్ సొసైటీ భూములను నిషేదిత జాబితానుండి తొలగించుటకు, పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశానికి ఆయనతో పాటు సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, పాల్గొన్నారు.



## వైద్య వ్యర్థాల నిర్వహణ
# పకడ్బందీగా చేపట్టాలి

**నిర్మల్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో వైద్య వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వైద్య వ్యర్థాల నిర్వహణపై (బయో మెడికల్ వేస్టేజీ మేనేజ్మెంట్) అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్ లు, వ్యాధి నిర్ధారణ కేంద్రాలు, పశు ఆసుపత్రులు, వైద్య శిబిరాల్లో నుంచి నిరంతరం వైద్య వ్యర్థాల సేకరించి, ప్రభుత్వం నిర్ధారించిన శాస్త్రీయ పద్ధతుల్లో సేకరించి, నిర్వీర్యం చేయాలని అన్నారు. ఇందుకు గాను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. అన్ని ఆసుపత్రులు తప్పని సరిగా కాలుష్య నియంత్రణ అనుమతులు కలిగి ఉం డాలని వివరించారు. అనుమతుల గడువులు ముగిస్తే ఎప్పటికప్పుడు రెన్యువల్ చేసుకుంటూ ఉండాలని తెలిపారు. అనుమతులు లేని, రెన్యువల్ చేసుకొని ఆసు పత్రులను గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని అన్నా రు. సమావేశంలో వైద్య, మున్సిపల్ శాఖల అధికా రులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాముకాటుతో మహిళ మృతి

**కెరమెరి, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
కెరమెరి మండలంలోని సావర్ ఖేడ గ్రామానికి చెందిన మొహర్లే సంధ్య 31 పాము కాటుతో మృతి చెందింది. సోమవారం తన పత్తి పొలంలో పత్తి తీసే క్రమంలో సాయంత్రం పాముకాటు వేసింది. స్థానిక కుటుంబ సభ్యులు గమనించి ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికి త్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# రాజ్ గోండు సేవ సమితి కమిటీల రద్దుపై కీలక నిర్ణయం

**ఖానాపూర్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్‌లో రాజ్ గోండు సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు నివాసంలో స్టిరింగ్ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో మంచిర్యాల, ఆదిలాబాద్, కుమ్రం భీం జిల్లా కమిటీలను రద్దు చేయాలని నిర్ణయించారు. నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేసే వారిని కమిటీలలోకి తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు సిడం అర్జు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కోరేంగా దావలాత్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగం విషంరావ్, మహారాష్ట్ర గోండి భాష కోయం పున్నేం అధ్యక్షులు ఉయక శ్యామరావు, కుంరం ఈశ్రు తదితరులు పాల్గొన్నారు.





## పనులు వేగవంతం చేయాలి

**కాగజ్‌నగర్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

ఇందిరమ్మ ఇళ్ల పనులను లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. కాగజ్‌నగర్‌లో చేపడుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనుల్లో ఎలాంటి ఆలస్యం చేయవద్దన్నారు. త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే ఎలాంటి సమస్యలున్నా కూడా లబ్ధిదారులు వెంటనే అధికారులను సంప్రదించాలన్నారు. పెండింగ్ పెట్టకుండా చూడాలన్నారు. ఇందిరమ్మ పథకం లబ్ధి పొందిన లబ్ధిదారులకు గూడు దొరుకుతుందన్నారు. ఇంటి నిర్మాణాల కోసం ఉచితంగా ఇసుకను అందిస్తున్నామని చెప్పారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, తహసీల్దార్ మధుకర్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, గృహనిర్మాణశాఖ అధికారులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తాం

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సయ్య**



**నేరడిగొండ, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ నేరడిగొండ మండల కేంద్రం లోని గ్రంథాలయాన్ని మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్స య్య సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని రిజిస్టర్లను పరిశీలించారు. రోజు ఎంత మంది వస్తున్నారని, బుక్స్ అందుబాటులో ఉన్నాయా లేదా అని వాకాబు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నిరుద్యోగులు పోటీ పరీక్షలు ప్రిపేర్ అవడానికి ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తామని, ఇక్కడే చదువుకునే ఏర్పాట్లు చేస్తామన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఆయనకు గ్రంథాలయ సిబ్బంది, నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఉపాధ్యక్షుడు ఆడే వసంత్ రావు, రాజశేఖర్ రెడ్డి, సంజీవ్, అశోక్, రమేష్, సద్దాం, లైబ్రేరియ న్ శ్రీకాంత్, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాంసి హైస్కూల్లో అదనపు కలెక్టర్ తనిఖీ

**తాంసి, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌ను మంగళవారం అదనపు కలెక్టర్ సోమ రాజేశ్వర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో జరుగుతున్న విద్యా కార్యకలాపాలు, మధ్యాహ్న భోజన పథకం నాణ్యత, పరిసరాల పరిశు భ్రతను సమీక్షించారు. విద్యార్థులతో మాట్లాడిన అదన పు కలెక్టర్, వారి హాజరు వివరాలు, చదువుపై ఆసక్తి, బోధన విధానాలను తెలుసుకున్నారు. త్వరలోనే మళ్లీ ఈ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేస్తాను. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల్లో ప్రజలు పాలుపంచుకోవాలి

**ప్రజల కోసమే పోలీసులు**
**- మంచిర్యాల డీసీపీ భాస్కర్**



**మంచిర్యాల, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పాలుపంచుకోవాలని, పోలీ సులు ప్రజల రక్షణ కోసమేనని మంచిర్యాల డీసీపీ భాస్కర్ అన్నారు. మంగళవారం అమరవీరుల సంస్మరణ సభలో భాగంగా సీసీ నుంచి మంచిర్యాల ఐబీ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజల ధన, మాన, ప్రాణాలను రక్షించే దుకే పోలీసులు ఉన్నారన్నారు. పోలీసులు రక్షణగా ఉన్నారు కాబట్టే ప్రజలు ప్రశాంతంగా ఉన్నారన్నా రు. సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే వారిపై, మత్తుకు బానిసయ్యే వారిపై నిఘా ఉంచి వారి స మాచారాన్ని పోలీసులకు అందించి శాంతి భద్ర తల పరిరక్షణలో ప్రజలు భాగస్వామ్యం కావాల న్నారు. దేశానికి ఆర్మీ రక్షణ కల్పిస్తుండగా ప్రజ లకు పోలీసులు రక్షణ కల్పిస్తున్నారన్నారు. ప్రజల రక్షణ కోసం ఎందరో పోలీసులు ప్రాణత్యాగం చే శారన్నారు. ప్రజల కష్ట నష్టాలను దూరం చేయ డం, ధన, మాన, ప్రాణాలను కాపాడడం మా బా ధ్యత అన్నారు. బాధితుల పట్ల సానుభూతితో ఉండడం వల్లనే కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల సీఐ ప్రమోద్‌రావు, నరేష్ కుమార్, బన్సి లాల్‌లతో పాటు భవన నిర్మాణ సంఘ నాయకులు, ప్లం బర్, ఎలక్ట్రికల్ సంఘం నాయకులు, యోగా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక ఏకాదశి.. పండరీపూర్‌కు ప్రత్యేక రైళ్లు

**ఆదిలాబాద్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

కార్తీక ఏకాదశిని పురస్కరించుకొని భక్తుల రద్దీ దృష్ట్యా ఆదిలాబాద్-పండరీపూర్- మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే నాందేడ్ డివిజన్ పీఆర్‌ఆర్ రాజేష్ షిండే ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31, నవంబర్ 4న (రైలు నెంబరు 07613), నవంబర్ 1,5న (రైలు నెంబరు 07614) పండరీపూర్-ఆదిలాబాద్‌కు రైళ్లు నడపనున్నట్లు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## లబ్ధిదారుడిపై కాంట్రాక్టర్ దౌర్జన్యం

**చెట్టుకు కట్టేసిన కాంట్రాక్టర్**
**ఇందిరమ్మ బిల్లు మంజూరైనా డబ్బులు ఇవ్వలేదని జులుం**
**సోనాల మండలంలో ఘటన**

**ఆదిలాబాద్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారునిపై మంగళవారం ఓ కాంట్రాక్టర్ దౌర్జన్యం చేశాడు. బిల్లు మంజూరైనప్పటికీ డబ్బులు ఇవ్వడం లేదంటూ అతన్ని చెట్టుకు కట్టేసిన ఘటన ఆదిలాబాద్ జిల్లా సోనాల మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని కోట (కే) గ్రామానికి చెందిన మారుతికి తన భార్య పేరు మీద ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. అయితే ఇంటి నిర్మాణ బిల్లులు వచ్చిన వెనువెంటనే చెల్లిస్తానంటూ కాంట్రాక్టర్ సత్యనారాయణతో సదరు లబ్ధిదారుడు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఇటీవల లక్ష రూపాయలు బిల్లు మంజూరైనప్పటికీ లబ్ధిదారుడు తనకు డబ్బులు ఇవ్వకుండా కాలం వెళ్లదీస్తుండడంతో కాంట్రాక్టర్ ఆగ్రహించాడు. మంగళవారం సాయంత్రం మండల కేంద్రంలో ఓ చెట్టుకు లబ్ధిదారున్ని కట్టేసి డబ్బులను ఇవ్వాలంటూ కాంట్రాక్టర్ ఒత్తిడి చేశారు. ఈ ఘటనపై ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు.



## ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలి



**ఆసిఫాబాద్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

నైపుణ్యతను పెంపొందించుకొని ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని సుప్రభాతం పాఠశాలలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన పథకం క్రింద నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ - ఉపాధి కల్పన కార్యక్రమంలో భాగంగా నైపుణ్యత శిక్షణ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన పథకం కింద ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్యత శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ జి ఎం ఎం, సాహితీ సంస్థ వారు శిక్షణ ఇవ్వడం అభినందనీయమని తెలిపారు. ఈ శిక్షణలో కంప్యూటర్ ఆంగ్లభాషపై అవగాహన, ఇతర నైపుణ్యతలపై ఇచ్చే శిక్షణను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని, జీవితంలో స్థిరపడాలని తెలిపారు. దేశంలో ప్రైవేటు రంగంలో అనేక ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని తెలిపారు. అంతరం అభ్యర్థులకు నైపుణ్యతా శిక్షణ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తరాం, తహసిల్దార్ మధుకర్, ఈ జి ఎం ఎం, సాహితీ సంస్థ ప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి



**మంచిర్యాల, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను రోడ్లు భవనాల శాఖ డి.ఈ. సజ్జత్ భాషా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించేందుకు వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసేందుకు 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకం పనులపై సిబ్బందితో సమీక్ష సమావేశం




## ఎంపీడీవో అంగడి రామకృష్ణ

**లోకేశ్వరం, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండల ఎంపీడీవో అంగడి రామకృష్ణ మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులపై సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఒక్కరూ పకడ్బందీగా పనిచేయాలి.కూలీల హాజరు,ఆన్ లైన్ నమోదు,సామాజిక నర్సరీలు,షెడ్ నెట్ ల ఏర్పాట్లు తదితర అంశాలను సమీక్షించారు.ఆధార్ అనుసంధానం 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇంటి పనులను లబ్దిదారులు వేగవంతం చేసెల చర్యలు చేపట్టాలని,ప్రభుత్వ హామీ మేరకు కొలతలు మించారాధని,అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉండాలని, బిల్లుల విషయంలో జాప్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సోలమాన్ రాజ్,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ఉపాదిహామీ సిబ్బంది పాల్గొన్నారు.



## పశువులకు టీకాలు వేయించాలి

**బజార్‌హత్నూర్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలని మండల పశు వైద్యాధికారి పార్విద్ హైమద్ అన్నారు. మంగళవారం మండలంలోని వార్త మన్నూర్, బుర్కపల్లి గ్రామాల్లో పశువులకు గలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు వేసి గాలి కుంటు వ్యాధి నివారణా టీకాలు పంపిణీ చేశారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువుల యజమానులు గోజాతి, గేదేజాతి పశువులకు తప్పకుండా టీకాలు వేయించాలని, టీకాల పంపిణీ శిబిరాలు అన్ని గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



**జన్నారం, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
మండలంలోని అల్లినగర్ టిడబ్ల్యూపీఎస్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని, ఏ సి ఎం ఓ లక్ష్మయ్య అన్నారు. మంగళవారం మండలంలోని అల్లినగర్ టి డబ్ల్యూ పిఎస్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల ఉపాధ్యాయుల హాజరు పట్టుకుని పరిశీలించారు. విద్యార్థుల చదువుపై ఆరా తీశారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ పాఠశాలకు రావాలన్నారు. కార్యక్రమంలో ఆశ్రమ స్కూల్ కాంప్లెక్స్ ఎస్ఎస్సి ఆర్ పి రఘునాథం పాఠశాల ఉపాధ్యాయులు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడిగా మహేష్ వర్మ

**మంచిర్యాల, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా మహేష్ వర్మను నియమిస్తూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మహేష్ వర్మ కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ నాయకులకు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ కొమ్ముల ప్రవీణ్ రాజ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి, రానున్న రోజుల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీని మంచిర్యాల జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా నాయకులు పాకాల దినకర్, దాస్యపు దీపక్, సీపతి సాయి కుమార్, చిరంజీవి, వెంకట్ పాల్గొన్నారు.



## శ్రావణి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**బెజ్జూర్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
దహెగాం మండలం గేరే గ్రామంలో జరిగిన కుల హత్యకు గురైన తొమ్మిది నెలల గర్భిణీ శ్రావణి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆదివాసి కోయ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సోయం చిన్నయ్య డిమాండ్ చేశారు. మంగళవారం బెజ్జూర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ కు ఆదివాసీ సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. శ్రావణి కుటుంబానికి ప్రభుత్వం రూ.20 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రక్షణ కల్పించాలని, కుటుంబానికి మూడెకరాల భూమి, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, కులాంతర రక్షణ బోర్డు ఏర్పాటు చేయాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితునికి శిక్షపడే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కోయ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నయ్య, ఆదివాసీ నాయకులు తలండి మధుకర్, కోట సతీష్, తిరుపతి, సరళ, వెంకటేష్ ,శంకర్, కోరేత తిరుపతి, అమృత పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిడితే కేసులు

**జన్నారం, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండల కేంద్రంలో ఎస్సై గొల్లపెల్లి అనూష ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా పాలువురికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం చాలా ప్రమాదకరమని, అలాంటి చర్యలు ప్రాణాంతక ఫలితాలకు దారి తీస్తాయని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడప రాదని అలా చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవణి హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా అన్ని రకాల ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






## అభివృద్ధి పనుల ప్రొసీడింగ్స్ బహిర్గతం చేయాలి

### బీఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్

**బెల్లంపల్లి, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 22 నెలల్లో బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధికి రూ.450 కోట్ల నిధులు ఎమ్మెల్యే గడ్డం వినోద్ తెచ్చారని కాంగ్రెస్ నాయకులు చెప్పడం అర్థరహితమని బీఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావన్ పేర్కొన్నారు. బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత బీఆర్ఎస్ పార్టీ హయాంలో నాటి ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యలు తెచ్చిన అభివృద్ధి పనుల ప్రొసీడింగ్స్ ల పనులు, పేర్లు ఎమ్మెల్యే వినోద్ మార్పించారాని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యే వినోద్ స్వంతంగా రూ.450 కోట్ల నిధులు నియోజకవర్గ అభివృద్ధికి తీసుకువచ్చినట్లు తప్పుడు ప్రచారం చేయడం కాంగ్రెస్ నాయకుల నీతిమాలిన చర్యని ఆయన విమర్శించారు. చేపట్టిన పనులను ఎమ్మెల్యే అనుచరులు పంచుకుని 5 నుంచి 10 శాతం కమిషండ్లకు కాంట్రాక్టర్లను, అధికారులను వేదిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యే గా గెలిచాక బెల్లంపల్లి లో ఇంజనీరింగ్, బీఈడీ, మండలానికో జూనియర్ కళాశాల, ఆర్టీసీ బస్సు డిపో ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఇప్పటికీ వాటి ఊసెత్తక పోవడం సిగ్గు చేటన్నారు. సీ ఎస్ ఆర్, స్పెషల్ డెవలప్ మెంట్, నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే ఎన్ని నిధులు తెచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే అనుచరులు ఆయన పేరుచెప్పి అధికారులను బెదిరిస్తూ ఇసుక, మొరం, అమ్ముకుంటున్నారని ఆయన ఆరోపించారు. పెద్దబుగ్గ రోడ్డు ఎమ్మెల్యేనే వేయించారాని గొప్పలు చెప్పడం సరికాదని, 2018లో నాటి అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి రూ. 3 కోట్లు మంజూరు చేయించారని, ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రహించాలని హితవు పలికారు. బుగ్గ రోడ్డుకు ఎమ్మెల్యే వినోద్ కేవలం అటవిశాఖ క్లియరెన్స్ మాత్రమే తెచ్చారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే తాను నియోజక వర్గ అభివృద్ధికి తెచ్చిన నిధులెన్నో శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏంటో వతేల్చు కునేందుకు బెల్లంపల్లి పోచమ్మ గుడివద్ద భహిరంగ చర్చకు సిద్ధమా? అని ఆయన కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీఆర్ఎస్ నాయకుల జోలికి కాంగ్రెస్ నేతలు వస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ నేతల ఇళ్ల ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# రెండు రోజుల్లో సోయా కొనుగోలు ప్రారంభం



### నియోజకవర్గంలో వంద వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
### మండలానికి రెండు మొక్కజొన్న సోయా కొనుగోలు కొనుగోలు కేంద్రాలు
### ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**లోకేశ్వరం, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**
రైతులకు మద్దతు ధర రావాలన్న ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో రెండు రోజుల్లో సోయా కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలియజేశారు తుఫాను వర్షాల కారణంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం చేసిందన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.వరి కొనుగోళ్లకు ఇబ్బందులు కలగకుండా నియోజకవర్గంలో మూడు నాలుగు గ్రామాలకు ఒకటి కలుపుకొని 100 కొనుగోలు కేంద్రాలులి ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా మండలానికి రెండు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు.పత్తి కొనుగోళ్లను త్వరితగతిన ప్రారంభిస్తామన్నారు. కొనుగోలు కేంద్రాల విషయంలో ఈపాటికి జిల్లా ఇన్చార్జ్ మంత్రికి, వ్యవసాయ శాఖ మంత్రికి విన్నవించడంతోపాటు, అధికారులకు చెప్పడం జరిగిందన్నారు.. రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే పంటను అమ్మాలని సూచించారు.



## డెకాయిట్ క్రేజీ అప్‌డేట్

అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న ద్విభాషా యాక్షన్ డ్రామా 'డెకాయిట్' విడుదల తేదీ మారింది. మొదట ఈ సినిమా 2025 డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా, షూటింగ్ సమయంలో అడివి శేష్‌కు యాక్షన్ సీక్వెన్స్ చేస్తూ గాయం కావడంతో చిత్రబృందం విడుదలను వాయిదా వేసింది. హీరో పూర్తిగా కోలుకుని మిగిలిన సన్నివేశాలను పూర్తి చేయడానికి సమయం కావాలని ఈ నిర్ణయం తీసుకున్నట్టు మూవీ టీమ్ తెలిపింది. ఇప్పుడు నిర్మాతలు కొత్త విడుదల తేదీని అధికారికంగా ప్రకటించారు. 'డెకాయిట్' మార్చి 19, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఉగాది, ఈద్ పండుగల సందర్భంలో సినిమాను విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను కూడా రిలీజ్ చేస్తూ అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని రేకెత్తించారు. ఈ సినిమాకు షనైల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. ఇది ఆయన తొలి చిత్రం. సుప్రియా యార్లగడ్డ, సునీల్ నారంగ్ సంయుక్తంగా అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తెలుగు, హిందీ భాషల్లో ఒకేసారి చిత్రీకరిస్తున్న ఈ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో అనురాగ్ కశ్యప్, ప్రకాశ్ రాజ్, సునీల్, అతుల్ కులకర్ణి, జైన్ మారీ ఖాన్ వంటి ప్రముఖ నటులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. 'డెకాయిట్'లో అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా స్క్రీన్‌పై కనిపించబోతున్నారు. వీరి కెమిస్ట్రీ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని టీమ్ చెబుతోంది. భీమ్స్ సిసిరోలియో ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం సినిమా పోస్ట్-ప్రొడక్షన్ దశలో ఉంది. ఈ చిత్రం ప్రేమ, యాక్షన్ అంశాలను మేళవించి థ్రిల్లింగ్ కథగా రూపొందుతున్నదట. అడివి శేష్ గాయపడిన తర్వాత మళ్లీ ఫిట్‌గా మారి షూటింగ్‌లో పాల్గొని మూవీ కంప్లీట్ చేసినట్టు మూవీ టీం తెలిపింది. మార్చి 19న విడుదల కానున్న 'డెకాయిట్'తో అడివి శేష్ మరో బ్లాక్‌బస్టర్ ఇవ్వబోతున్నాడని అభిమానులు ఆశిస్తున్నారు. కొత్త పోస్టర్, రిలీజ్ డేట్‌తో సినిమా మీద ఆసక్తి మరింత పెరిగింది.



## స్టార్ హీరోలతో కలిసి రాలే..

టాలీవుడ్ లో అను ఇమ్మాన్యుయేల్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు పనిచేసిందంతా స్టార్ హీరోలతోనే. నాని, పవన్ కళ్యాణ్, అల్లు అర్జున్., గోపీచంద్, శర్వానంద్, నాగచైతన్య లాంటి స్టార్ హీరోలకు జోడీగా నటించింది. కోలీవుడ్ లో విశాల్, శివ కార్తికేయన్, కార్తీ లాంటి స్టార్ హీరోలతో ఆడిపాడింది. కానీ ఇవేవి కూడా అమ్మడి కెరీర్ కి కలిసి రాలేదు. వాళ్లతో నటించిన సినిమాలన్నీ ఆశించిన ఫలితాలు సాధించలేదు. బాక్సాఫీస్ వద్ద నిరుత్సాహాన్నే మిగిల్చాయి. అయినా దాదాపు తొమ్మిదేళ్ల పాటు, నటిగా ఏదో సినిమాతో ప్రేక్షకుల మధ్యలోనే ఉంది. కానీ రెండేళ్లగా అను జాడ ఎక్కడా కనిపించలేదు. చివరిగా కార్తీ హీరోగా నటించిన `జపాన్` లో నటించింది. ఆ సినిమా ఫ్లాప్ తర్వాత అమ్మడు కనిపించలేదు. దీంతో అను తిరిగి స్టేట్స్ వెళ్లిపోయిందా? మరో వృత్తిలో స్థిర పడిందా? అన్న సందేహాలు వ్యక్తమయ్యాయి. కానీ తాజాగా 'ది గర్ల్ ఫ్రెండ్' లో కీలక పాత్రకు ఎంపికైంది. ఇందులో రష్మికా మందన్నా లీడ్ రోల్ పోషిస్తుంది. ఈ సినిమాపై భారీ అంచనాలే ఉన్నాయి. రష్మికకు పాన్ ఇండియాలో గుర్తింపు ఉండటంతో ఈ ప్రాజెక్ట్ ప్రతిష్ఠాత్మకంగా మారింది. సినిమా సక్సెస్ అయితే అందరికీ మంచి పేరొస్తుంది.అయితే ఈ సినిమాతో అను ఇమ్మాన్యూయేల్ కెరీర్ కూడా కొత్త టర్నింగ్ తీసుకున్నట్లే. ఒకసారి కీలక పాత్రలకు ఎంట్రీ ఇస్తే మళ్లీ హీరోయిన్ అవకాశాలు కష్టం. టాలీవుడ్ లో ఇదో సెంటిమెంట్ గా కనిపిస్తుంది. కీలక పాత్రధారిని హీరోయిన్గా ఏ దర్శక, నిర్మాత అంగీకరించరు. మళ్లీ క్యామియో పాత్రలు..కీలక పాత్రలు ఇవ్వడానికే చూస్తారు తప్ప హీరోయిన్ ఛాన్స్ అంటే నిర్మొహమాటంగా నో చెప్పేస్తారు. మరి కీలక పాత్ర ధారిగానైనా అను బిజీ అవుతుందా? అన్నది చూడాలి. సినిమాలో `దుర్గ` అనే బోల్డ్ పాత్రలో అనుఇమ్మాన్యూయేల్ కనిపించనుంది. ఇలాంటి పాత్రలకు పర్ఫెక్ట్ బ్యూటీ. ఇప్పటికే అమ్మడిపై ఆరకమైన ఇమేజ్ ఉండనే ఉంది. ఈ అమ్మడు హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన సమయంలోనే బోల్డ్ పాత్రలకు పర్ఫెక్ట్ గా సెట్ అవుతుందనే ప్రచారం జరిగింది. కానీ అందుకు భిన్నమైన పాత్రలు అందుకుంది. తాజా సన్నివేశం నేపథ్యంలో పర్ఫెక్ట్ రోల్ పడిందంటూ ఓనెటి జనుడు పోస్ట్ పెట్టాడు. ఈ తరహా పాత్రలతో విదేశీ బ్యూటీ కెరీర్ కొత్త టర్నింగ్ తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాడు.




## యూట్యూబ్‌ను షేక్ చేస్తున్న 'ఏమి మాయ ప్రేమలోన' సాంగ్..

అకీ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌లో అనిల్ ఇనుమడుగు హీరోగా వేణి రావ్ (Veni Rao) హీరోయిన్‌గా తెరకెక్కిన 'ఏమి మాయ ప్రేమలోన' మ్యూజిక్ ఆల్బమ్ ప్రస్తుతం యూట్యూబ్‌లో ట్రెండింగ్ అవుతోంది. పాట రిలీజ్ అయిన కొన్నిరోజులకే ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. ఈ పాటకు 1 మిలియన్ వ్యూస్ రావడంతో పాటు యూట్యూబ్‌లో ప్రజెంట్ ట్రెండింగ్ అవుతోంది. అయితే ఇందులో లీడ్ రోల్‌లో నటించిన అనిల్ ఇనుమడుగు ఈ పాటకు లిరిక్స్ అందించారు. అలాగే ఈ పాటను కూడా అతనే డైరెక్టరేట్ చేశారు. అయితే మార్క్ ప్రశాంత్ సంగీతం అందించిన 'ఏమి మాయ ప్రేమలోన' సాంగ్‌ను దిన్కర్ కలువుల, దివ్య ఐశ్వర్య ఆలపించారు. అయితే ఈ పాట లిరిక్స్ అయితే అదిరిపోయాయి. ఈ లిరిక్స్ విన్న ప్రేక్షకులు బాగుందని కాంప్లిమెంట్స్ ఇస్తున్నారు. కేరళలో టూరిస్ట్ గైడ్‌గా ఉండే ఓ అనాథ కుర్రాడి జీవితంలో ఓ మేఘాలు కమ్ముకున్న రోజు ఓ అందమైన అమ్మాయి కనిపిస్తుంది. ఈ మేఘాల మధ్యన దాగిన మెరుపులా ఆ కుర్రాడికి తారాసపడిన ఆ అమ్మాయి ప్రేమని గెలుచుకునే ఓ సున్నితమైన కథాంశం నేపథ్యంలో తెరకెక్కింది. దసరా కానుకగా యూట్యూబ్ లో రిలీజ్ అయిన ఏమి మాయ ప్రేమాలోన సాంగ్ తాజాగా 1 మిలియన్ వ్యూస్ సంపాదించుకుంది. నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. కాన్సెప్ట్‌తో పాటు డైరెక్షన్ కూడా బాగుందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ముఖ్యంగా సినిమాటోగ్రఫీ సూపర్బ్‌గా ఉందని చెప్పాలి. కేరళలోని లొకేషన్స్‌ను చూడముచ్చటగా సినిమాటోగ్రాఫర్ శ్రవణ్ చూపించాడు. ప్రతీ ఫ్రేమ్‌ను కూడా రిచ్‌గా చూపించాడు. లీడ్ రోల్స్ చేసిన అనిల్, వేణి రావ్ జోడి బాగుంది. స్క్రీన్ మీదా ఇద్దరు సహజంగా నటించారు. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన పది నిమిషాల నిడివి కలిగిన ఏమి మాయ ప్రేమలోన సాంగ్‌ను అకి క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌లో యంగ్ నిర్మాతలు అజయ్, విష్ణు నిర్మించారు. మరి ఇంతటి అద్భుతమైన సాంగ్‌ను ఓసారి మీరు చూసేయండి.



## యష్ 'టాక్సిక్' రిలీజ్ లేదా!

కేజీఎఫ్' బ్లాక్ బస్టర్ తర్వాత కన్నడ సూపర్ స్టార్ యష్ నుంచి వస్తున్న నెక్స్ట్ మూవీ 'టాక్సిక్' పై అంచనాలు భారీగా నెలకొన్నాయి. అయితే లేటెస్ట్ అప్డేట్ ప్రకారం.. ఈ సినిమా మరోసారి వాయిదా పడినట్లు తెలుస్తోంది. ముందుగా వచ్చే ఏడాది (2026) ఉగాది కానుకగా విడుదల చేయాలని నిర్ణయించారు మేకర్స్. కానీ, నిర్మాణంలో కొన్ని సమస్యలు తలెత్తడంతో సినిమా విడుదలను పోస్ట్ పోన్ చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు.. డైరెక్టర్ గీతూ మోహన్ దాస్ మేకింగ్ స్టైల్ యష్ మాస్ ఇమేజ్ కి సరిపోవడం లేదట. ఈ కారణంతోనే సినిమాను వాయిదా వేస్తున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా గీతూ మోహన్ సినిమాల్లోని పాత్రలు చాలా సెన్స్ బుల్ అండ్, సాఫ్ట్ గా కనిపిస్తుంటాయి. దీంతో ఆమె మేకింగ్ స్టైల్ యష్ ఇమేజ్ కి మ్యాచ్ అవ్వడం లేదని సినీ వర్గాల్లో టాక్. హీరో యష్ కూడా సినిమాలోని కొన్ని సన్నివేశాల అవుట్ పుట్ విషయంలో అసంతృప్తిగా ఉన్నారట. దీంతో యష్ ఫాలోయింగ్, మాస్ ఇమేజ్ ను దృష్టిలో పెట్టుకొని.. సినిమాలో మరింత మాస్ అండ్ కమర్షియల్ ఎలిమినేట్స్ చేర్చడానికి మార్పులు చేస్తున్నారట. మరో వైపు టాక్సిక్ విడుదల పోస్ట్ పోన్ అంటూ వస్తున్న వార్తల్లో ఏ మాత్రం నిజంలేదని.. అవి కేవలం పుకార్లేననే ప్రచారం కూడా జరుగుతోంది. యష్ టాక్సిక్ షూటింగ్ చివరి దశకు చేరుకుందని.. మార్చి 2026లో విడుదలకు సిద్ధంగా ఉందని చెబుతున్నారు.

## ఇష్టం లేకపోయినా సరే

స్టార్ హీరోయిన్ శ్రీలీల నెక్స్ట్ మాస్ జాతరతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ధమాకా తర్వాత రవితేజ తో కలిసి శ్రీలీల చేసిన సినిమా ఇది. అందుకే ఈ సినిమా మీద చాలా హైప్ ఉంది. ఐతే మాస్ జాతరలో తనది ఒక ప్రత్యేకమైన పాత్ర అంటుంది అమ్మడు. మాస్ పాత్రలు చేయాలని ఉంటుంది కానీ తనకు అలాంటి రోల్స్ రావట్లేదని చెబుతుంది శ్రీలీల. ఇక ఈమధ్య తన లుక్ లో మార్పుల వెనక సీక్రెట్ బయట పెట్టింది శ్రీలీల. వరుస స్టార్ సినిమాలతో బిజీ అయిన శ్రీలీల సరైన డైట్ పాటించక కాస్త బొద్దుగా మారింది. అంతేకాదు ఆమెకు అమ్మమ్మ వాళ్లు చేసే అరిసెలు అంటే చాలా ఇష్టమట. ఒంగోలు నుంచి అరిసెలు వస్తే మొత్తం ప్యాకెట్ తినేదాకా లేచేది కాదట శ్రీలీల. ఐతే ఇప్పుడు అలా తినడం మానేసి తన లుక్ మీద చాలా ఫోకస్ చేస్తున్నట్టు చెప్పుకొచ్చింది శ్రీలీల. అందుకే ఈమధ్య అమ్మడు పూర్తిగా స్లిమ్ లుక్ అయ్యింది. ఫుడ్ విషయంలో కండీషన్స్ అప్లై చేసుకుంటున్నా..ఒక డాక్టర్ గా ఎలాంటి ఫుడ్ తీసుకుంటే బెటర్ అని తెలుసు కాబట్టి అలాంటి ఫుడ్ తోనే మెయింటైన్ చేస్తున్నా అంటుంది శ్రీలీల.తనను చూడటానికి థియేటర్ కి వచ్చే ఆడియన్స్ కి బాగా కనిపించాలి కదా అంటూ తనలో ఈ మార్పు వెనక రీజన్ చెప్పింది శ్రీలీల. రవితేజ మాస్ జాతరలో శ్రీలీల నిజంగానే ప్రేక్షకులను ఇంప్రెస్ చేసేలా ఉంది. తెలుగులోనే కాదు బాలీవుడ్ లో శ్రీలీల తెరంగేట్రం చేసింది. కార్తీక్ ఆర్యన్ తో ఆమె చేస్తున్న సినిమా ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసింది.తెలుగులో టాప్ స్టార్స్ తో నటిస్తున్న శ్రీలీల తనకు పోటీగా వస్తున్న భామలకు టఫ్ ఫైట్ ఇచ్చేందుకు ఇక మీదట గ్లామర్ రోల్స్ మాత్రమే కాదు అభినయానికి ప్రాధాన్యత ఉన్న రోల్స్ కూడా చేయాలని ఫిక్స్ అయ్యింది. ఐతే శ్రీలీల అనగానే ఆడియన్స్ అందరికీ ఆమె డాన్స్ మాత్రమే గుర్తొచ్చేలా చేసిన ఈ అమ్మడు లేటెస్ట్ స్లిం లుక్ తో మరింత సర్ ప్రైజ్ చేస్తుంది.సౌత్ నుంచి బాలీవుడ్ కి వెళ్లిన హీరోయిన్స్ చాలా తక్కువ ఉన్నారు. ఐతే శ్రీలీల మాత్రం తనకంటూ ఒక సెపరేట్ మార్క్ ఉండేలా చూస్తుంది. కార్తీక్ ఆర్యన్ తో తొలి సినిమా సైన్ చేసిన అమ్మడు మరో రెండు సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నట్టు తెలుస్తుంది. శ్రీలీల అటు తమిళ్ లో కూడా పరాశక్తి సినిమాలో ఛాన్స్ అందుకుంది. శివ కార్తికేయన్ హీరోగా నటించిన ఈ సినిమాలో రవి మోహన్, అథర్వ మురళి కూడా నటించారు.



# సైబర్ ఆర్థిక నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ బిట్ల పెర్సిస్

**ముథోల్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

ప్రతి ఒక్కరు సైబర్ ఆర్థిక నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ముథోల్ ఎస్ఐ బిట్ల పెర్సిస్ అన్నారు. ముథోల్ మండలంలోని చించాల గ్రామంలో మంగళవారం రాత్రి పోలిస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, మూఢనమ్మకాల పట్ల అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సైబర్ నేరాలపై వీడియో రూపంలో ప్రదర్శించారు. అలాగే మూఢనమ్మకాల పై ప్రముఖ మెజిషన్ సుధాకర్ అవగాహన కల్పించారు.ఆనంతరం ఎస్ఐ మాట్లాడారు. అపరిచిత వ్యక్తులు పోన్ చేస్తే ఓటిపి చెప్పవద్దున్నారు. బ్యాంకు వారు నేరుగా ఎప్పుడూ పోన్ చేయరని తెలిపారు. ఈ విషయాన్ని ప్రతీ ఒక్కరు గమనించాలన్నారు. ఇలాంటి ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా పోన్ కాల్స్ వస్తే పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయాలన్నారు. గ్రామాల్లో బాబాల మోసాలు పట్ల జాగ్రత్తగా ఉండాల న్నారు. యువకులు మత్తు పదార్థాల వాడకాన్నికి దూరం గా ఉండాలన్నారు. ఏదైనా సమాచారం తెలిసిన వెంటనే పోలిసులకు తెలియజేయలన్నా రు. గ్రామంలో సీసీ కెమె రాలను ఏర్పాటు చేయించుకోవాల న్నారు. వాహనదా రులు ట్రాఫిక్ నిబంధనలు తప్పని సారిగా పాటించాలన్నా రు. నిర్మల్ పోలీస్– మీ పోలీస్‌గా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.






## అన్నదాత ప్రాణం తీసిన అప్పులు

**లోకేశ్వరం, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల చేతికి వచ్చిన అరకొర దిగుబడులతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక అన్నదాత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన లోకేశ్వరం మండలంలో జరిగింది. ఎస్సై అశోక్, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మొహాల గ్రామానికి చెందిన దండే గంగన్న (53) అనే రైతు అప్పుల బాధతో మంగళవారం వేకువజామున ఇంటి ముందర చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడు గత రెండు సంవత్సరాల క్రితం పెద్ద కుమార్తె పెళ్లి చేయగా ఆ సమయంలో చేసిన అప్పులు సైతం తీర్చే దారి లేక మనస్థాపంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సైంటిఫిక్ గోదాం నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్

**ముథోల్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

భైంసా మండలంలోని మహాగాం గ్రామాన్ని సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా భైంసా మండ లంలో కొత్తగా సైంటిఫిక్ గోదాం నిర్మాణానికి ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. వివరాలను తెలుసుకొన్న అనంతరం సబ్ కలెక్టర్ స్థానిక రైతులతో రాబోయే ధాన్యం కొనుగోలు సీజన్‌పై చర్చించారు.





## పోగొట్టుకున్న బ్యాగు తిరిగి బాధితురాలికి అప్పగింత

**ఆదిలాబాద్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

క్షణాల వ్యవధిలో స్పందించి పోగొట్టుకున్న బ్యాగును తిరిగి బాధితులకు అందించేలా కృషి చేసినా పోలీస్ సిబ్బందిని డీఎస్పీ జీవన్ రెడ్డి అభినందించారు. వివరా ల్లోకెళ్తే.. దీపావళి పండగ నిమిత్తం సొంత ఊరుకు వెళ్ళిన సునీత తిరిగి వచ్చిన క్రమంలో రైల్వే స్టేషన్లో బ్యా గును పోగొట్టుకుంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు బ్యా గును స్వాధీనం చేసుకొని అప్పగించినట్లు తెలిపారు.

## ఆరోగ్య పాఠశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**బజార్‌హత్నూర్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

బజార్హత్నూర్ మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం తెలంగాణ సాంస్కృతిక కళాబృందం సభ్యులు కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యా ధులు, మానసిక వ్యక్తిత్వ వికాసం, విద్య ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులున్నారు.

## సంపంగి వరి రకంపై రైతులకు అవగాహన




**ముథోల్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

ముథోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామ శివారులో గల కాశిరాం అనే రైతు పొలంలో మంగళవారం సంపంగి- 15048 వరి రకంపై క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పాల్గొని రైతులకు సంపంగి–15048 రకానికి సంబంధించిన ప్రత్యేకతలు, దిగుబడి లక్షణాలు, వ్యాధి నిరోధకత, తక్కువ కాలంలో పంట పండించే సామర్థ్యం వంటి అంశాలపై వివరంగా రైతులకు అవగాహన కల్పించారు. కంపెనీ ప్రతినిధులు ప్రవీణ్ రావు,శంకర్ పటేల్ లు మాట్లాడుతూ. సంపంగి రకం రైతులకు అధిక దిగుబడితో పాటు, మంచి ధాన్య నాణ్యతను ఇస్తుందని వారు తెలిపారు. తక్కువనీటివినియోగంతో ఎక్కువ ఉత్పత్తి సాధ్యమవుతుందని వివరించారు.ఈకార్యక్రమంలో పలువురు రైతులు, పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## నేడు ఆదిలాబాద్ పత్తి మార్కెట్ బంద్



**ఆదిలాబాద్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

అతి భారీ వర్షాలు పడే సూచన ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారి చేసినందుకు ఈనెల 29న బుధవారం పత్తి కొనుగోళ్ళు జరగవని పత్తి మార్కెట్ బంద్ ప్రకటిస్తున్నట్లు మార్కెట్ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకున్న రైతులు స్లాట్ ను రద్దు చేసుకోవాలన్నారు. వాతావరణ పరిస్థితులను బట్టి మరుసటి పని దినాలలో స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. కావున రైతు సోదరులు ఈ విషయాన్ని గమనించి పత్తిని మార్కెట్ కు తీసుకరావద్దని సూచించారు. రైతులు అందరు వ్యవసాయ మార్కెట్ కమిటికి సహకరించాలని కోరారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



**బెల్లంపల్లి, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని హనుమాన్ బస్తిలో భూలక్ష్మి, మహాలక్ష్మి అమ్మవార్ల బొడ్రాయి 5వ వార్షికోత్సవాన్ని మంగళ వారం బస్తీ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సం దర్భంగా పెద్ద ఎత్తున పోచమ్మ బోనాల జాతరను నిర్వ హించారు. హనుమాన్ బస్తీలోని బొడ్రాయి అమ్మవార్ల నుండి పోచమ్మ దేవాలయం వరకు డప్పు చప్పులతో మహిళలు బోనమెత్తుకొని ఊరేగింపుగా తరలి వెళ్లారు.

# ప్రజలను మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

**ఆసిఫాబాద్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

స్టాక్స్ మార్కెట్.. ఐపీఓ ఆన్‌లైన్ పెట్టుబడి పేరుతో ప్రజలను మోసం చేసి ఒకరిని అరెస్టు చేసినట్లు కాగజ్‌నగర్ డిఎస్పీ వహీ దుద్దీన్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడారు. అశోక్ అనే వ్యక్తి వాట్సాప్ గ్రూప్ సృష్టించి. అం దులో 108 మందిని చేర్చి, స్టాక్స్, ఐపీఓ ఆన్‌లైన్ ఇన్వెస్ట్మెంట్ పెట్టుబడుల పేరుతో ప్రజలను మోసం చేసినట్టు కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన పలువురు 5.7.2025న కాగజ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు విచారణ ప్రారంభించారు. ఇందులో 26 మంది బాధితుల రూ. 76,50,000 డబ్బును స్టాక్స్ పేరుతో ఇన్వెస్ట్ చేసినట్లు గుర్తించి. డి ఫోర్ సీ బృందం తమ సాంకేతిక పరిజ్ఞానంతో గ్రూప్ అడ్మినైన నిందితుడు అశోక్ గు ర్తించి పట్టుకున్నట్లు డీఎస్పీ పేర్కొన్నారు. సోషల్ మీడియా పెట్టుబడులు నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**మామడ, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**



గుర్తు తెలియని వాహనం ఢీ కొని యువకుడు మృతి చెందిన ఘటన మామడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్ర కారం.. మండల పరిధిలోని బూరు గుపల్లి గ్రామ సమీపంలోని రహదారి పై మంగళవారం జరిగిన ప్రమాదం లో బీహార్‌కి చెందిన లోకేశ్వర్ నాయక్ (25) మృతి చెం దాడు. లోకేశ్వర్ ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వైపు నకు వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొనడం తో తలకు, కాలుకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మరణిం చారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు పేర్కొన్నారు.

## రైతుల మేలు కోసమే కొనుగోలు కేంద్రాలు

**లక్షెట్టిపేట, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

రైతుల మేలుకోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ ప్రేమ్ చంద్ అన్నారు. మంగళవారం దండేపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తామని ఆయన వెల్లడించారు.

## ఆరు మద్యం దుకాణాలకు సప్లిమెంటరీ నోటిఫికేషన్

**ఆదిలాబాద్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్‌లో 2025–27 సంవత్సరానికి సంబంధించిన నూతన మద్యం పాలసీలో భాగంగా మిగిలిన 6 మద్యం దు కాణాలకు సప్లిమెంటరీ నోటిఫికేషన్ జారీ అయినట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారిణి వై. హిమశ్రీ ఓ ప్రక టనలో తెలిపారు. ఈ ఆరు మద్యం షాపులకు దరఖాస్తులను ఆదిలాబాద్ ఎక్సైజ్ కార్యాలయంలో నవంబర్ 1 వరకు స్వీకరిస్తామని తెలిపారు. దుకాణాలకు సంబంధించిన లక్కీ డ్రా నవంబర్ 3న జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. ఆసక్తి గలవారు ఆదిలాబాద్ పరిధిలో తలమడుగు, తాంసి, భీమ్పూర్, ఇచ్చోడ పరిధిలో అడేగామ–కె, సిరికొండ, ఉట్నూర్ పరిధిలో లోకారి–కె దుకాణాలకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

## జనసేన పార్టీని ముందుకు తీసుకెళ్లండి

### జనసేన రాష్ట్ర ప్రచారకార్యదర్శి సాగర్

**తలమడుగు, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

జిల్లా వ్యాప్తంగా జనసేన పార్టీని బలోపేతం చేస్తు ప్రజల కష్టసుఖాల్లో జనసేన నాయకులు ఉండాలని రాష్ట్ర ప్రచా రకార్యదర్శి ఆర్కె సాగర్ జిల్లా నాయకులకు సూ చించారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లా జనసేన ఇన్చార్జ్ సైదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని జనసేన కార్యాల యంలో పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్కే సాగరను మంగళ వారం జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలి శారు. పార్టీ ఎదు గుదల కోసం ప్రతి ఒక్కరు కష్టపడితేనే తెలంగాణలో పార్టీ నిల బడుతుందని గ్రామాల్లో జిల్లా నాయకులు సంచరించి సభ్యత్వ నమోదు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో జనసేన జిల్లా నాయకులు శ్రీరామ్ అనిల్ కుమార్ పర్వత నేని శ్రీనివా స్ సందీప్, కార్తీక్ సా యిరీ వినయ్‌లు కలవడం జరిగింది.



# తేమ తాకట్లు.. పత్తి రైతు కుదేలు

# సీసీఐ.. అంతే..!

- ప్రైవేటు వైపే పత్తి రైతుల మొగ్గు..
- కర్షకులపై కత్తికట్టిన వాతావరణం?
- విక్రయాలపై ప్రభావం
- పడిపోతున్న ధరలతో ఆందోళన
- సీసీఐ నిబంధనలకు దూరంగా తేమ శాతం
- ఇదే అదనుగా వ్యాపారులు అడ్డగోలుగా నిర్ణయం..
- పెట్టుబడి వచ్చేలా లేదని ఆవేదన

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

ఉమ్మడి జిల్లాలో తెల్ల బంగారంగా పిలుచుకునే పత్తికి ఈ యేడు ధర లేదు. భారీ వర్షాలతో పంట దెబ్బతినగా దిగుబడి తగ్గడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఉన్న పంటను అకాల వర్షాలు దెబ్బతీస్తుండటం, మార్కెట్‌కు వస్తే ధర లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం పండిన పత్తిని అమ్మినా పెట్టుబడి వచ్చే పరిస్థితి లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఎట్టకేలకు సీసీఐ పత్తి కొనుగోళ్లను ప్రారంభించినా మద్దతు ధర వస్తుందో రాదో అనే టెన్షన్ నెలకొంది. ఉమ్మడి జిల్లా పరిధిలో అన్ని మార్కెట్ యార్డులతో పాటు ఎంపిక చేసిన జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలుకు సిద్ధమవుతుంది. కపాస్ కిసాన్ యాప్ ద్వారా నమోదు చేసుకున్న రైతుల పత్తిని సీసీఐ కొనుగోలు చేయనుంది. రైతులు, రైతు సంఘాల నేతలు మాత్రం కొర్రీలు పెట్టకుండా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## భారీగా తగ్గిన దిగుబడి..

ఉమ్మడి జిల్లా పరిధిలో ఈ యేడు ధర వస్తుందనే నమ్మకంతో ఎక్కువమంది రైతులు పత్తి సాగు చేశారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలలో పడిన భారీ వర్షాలతో నీళ్లు నిలిచి పంట దెబ్బతింది. ఆరు జిల్లాల పరిధిలో పత్తి పంటకు తీవ్ర నష్టం జరిగింది. ఉన్న పంట కూడా అకాల వర్షాలతో దెబ్బతింటుంది. పత్తి చేనులోనే తడిసి నల్ల బడుతోంది. ఏరిన పత్తి కూడా ఆరబోసినా ఫలితం ఉండడం లేదు. ఈ యేడు వర్గాలతో దిగుబడి తగ్గింది. ఎకరాకు పది క్వింటాల వరకు దిగుబడి వస్తుందని అంచనా వేసినా ప్రస్తుతం 5 నుంచి 8 క్వింటాళ్ల వరకే వస్తుంది. కొంత మంది రైతులకు అంతకన్నా తక్కువ దిగుబడి వస్తోంది.

## అకాల వర్షాలతో తప్పని తిప్పలు...

జిల్లాలో పత్తి రైతులకు పరేషాన్ తప్పడం లేదు. ఈ ఏడాది కురిసిన అధిక వర్షాలతో ఆశించిన దిగుబడి రాక ఇప్పటికే ఆందోళన చెందుతున్నారు. వచ్చిన అరకొర పంటను మార్కెట్‌లో విక్రయించేందుకు సైతం అవస్థలు తప్పడం లేదు. తేమ శాతం 12దాటితే కొనేందుకు సీసీఐ నిరాకరిస్తుండగా.. ప్రైవేట్ వ్యాపారులు ధర తగ్గించడం వారిని మరింత ఆందోళనకు గురిచేస్తోంది. విక్రయానికి తెచ్చిన పత్తిలో తేమశాతం అధికంగా ఉండటంతో కొంతమంది రైతులు తిరిగి ఇంటిని తీసుకెళుతుండగా.. నిల్వ చేసే స్థలం లేనివారు యార్డు లోనే ఆరబెడుతూ రోజుల తరబడి నిరీక్షించాల్సిన దుస్థితి. మరోవైపు మోంథా తుపాను ప్రభావం వారిలో మరింత గుబులు రేపుతోంది. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సీసీఐ నిబంధనలు సడలించి త్వరగా కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ససేమిరా అంటున్న సీసీఐ

తేమశాతం పేరిట సీసీఐ విధిస్తున్న నిబంధన రైతుల పాలిట శాపంగా మారింది. 12 శాతంలోపు ఉంటేనే సీసీఐ కొనుగోలు చేస్తుంది. అది కూడా 8శాతానికి మాత్రమే కేంద్రం ప్రకటించిన మద్దతు ధర రూ.8,110 చెల్లిస్తుంది. 9 నుంచి ఒక్కోశాతానికి రూ.81.10 చొప్పున కోత విధిస్తున్నారు. 12శాతం మించితే కొనుగోలుకు నిరాకరిస్తున్నారు. ఈ క్రమంలో కొందరు చేసేది లేక తక్కవ ధరకే ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకొని నష్టపోతున్నారు. మరికొంతమంది రైతులు పంటను తిరిగి ఇంటికి తీసుకెలుతున్నారు. ఇంటి వద్ద నిల్వచేసే అవకాశం లేని వారు యార్డులోనే తేమశాతం తగ్గేంతవరకు ఆరబెడుతున్నారు. రోజుల తరబడి అక్కడే పడిగాపులు కాస్తున్నారు. రెండో రోజు రూ.140 తగ్గించిన వ్యాపారులు ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో రెండో రోజు అదే పరిస్థితి నెలకొంది. తేమశాతం 12కు మించితే పత్తిని కొనేందుకు సీసీఐ నిరాకరించడంతో ప్రైవేట్ వ్యాపారులు తమకు అనుకూలంగా మార్చుకున్నారు. తొలిరోజు క్వింటాల్‌కు రూ.6,950తో కొనుగోలు చేశారు. మంగళవారం మళ్లీ బహిరంగ మార్కెట్ పేరిట క్వింటాల్‌కు రూ.140 తగ్గించి క్వింటాలు రూ.6,810తో కొనుగోలుచేశారు. మద్దతు ధర రూ.8,110 ఉండగా తొలి రోజున తేమశాతం 13 నుంచి 20 రావడంతో సీసీఐ కొనుగోలు చేయలేదు. దీంతో రైతులు ఆందోళనకు దిగడంతో కలెక్టర్, ఎమ్మెల్యేలు సర్దిచెప్పడంతో వ్యాపారులు పత్తిని కొనుగోలు చేశారు. మొదటి రోజు కంటే మరుసటి రోజు మరింత ధర తగ్గించడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ఈ ధరకు విక్రయిస్తే తమకు పెట్టుబడులు కూడా రావని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తేమ శాతం సడలించి కొనుగోలు చేసేలా చూడాలని కోరుతున్నారు. లేకుంటే తాము తీవ్రంగా నష్ట పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అనుకూలించని వాతావరణం

ఈ ఏడాది పత్తి రైతులపై వరణుడు కన్నెర్ర జేశాడు. అధిక వర్షాలు పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపాయి. ఎకరాకు 5 నుంచి 6 క్వింటాళ్లు కూడా రాని పరిస్థితి. వచ్చిన కొద్దిపాటి దిగుబడిని సైతం విక్రయించేందదుకు అవస్థలు తప్పడం లేదు. తేమ శాతం నిబంధన వారికి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. సహజంగా తొలి విడతలో వచ్చే పత్తి లో తేమశాతం అధికంగా ఉంటుంది. ఈ క్రమంలో సీసీఐ మాత్రం నిబంధనల మేరకే కొనుగోలు చేస్తామని చెబుతోంది. దీంతో ఆరబెట్టేందుకు వారి ఇక్కట్లు వర్ణనాతీతంగా మారాయి. తుపాన్ ప్రభావంతో బుధవారం పత్తి కొనుగోళ్లను నిలిపివేసిన అధికారులు స్లాట్ బుకింగ్లను రద్దు చేసుకోవాలని రైతులకు సూచిస్తున్నారు. దీంతో 425 బుకింగ్‌లు రద్దయ్యే అవకాశముందని మార్కెటింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు.



# ముంచిన.. మొంథా

- దంచికొట్టిన వానలు
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పలు చోట్ల భారీ వర్షం
- తడిసిముద్దయిన పత్తి, వరి, సోయా, మొక్క జొన్న
- నేడూ భారీ వర్ష సూచన
- వాతావరణ శాఖ అలర్ట్
- నేడు ఆదిలాబాద్ జిల్లాలో పత్తి కొనుగోళ్లు బంద్

అకాల వర్షాలు రైతుల ఉసురుతీస్తున్నాయి. ఆరుగాలం కష్టించి లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పండించిన పంటలు చేతికందే సమయంలో ప్రకృతి ఆగ్రహానికి గురై నీటి పాలవుతున్నాయి. నిర్మల్ జిల్లా ముథోల్ నియోజకవర్గంలో గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి కోతకొచ్చిన పత్తి, వరి, సోయా, జొన్న నేలమట్టమై, వరి వెన్నులు నీటి పాలయ్యాయి. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరారు.

- ప్రభాత సమాచారం, ముథోల్









# లొంగిపోయిన మరో అగ్రనేత



- అజ్ఞాతం వీడిన బండి ప్రకాశ్.. ▪ 45 ఏళ్లుగా అడవిలోనే..
- వివిధస్థాయిల్లో పని చేసిన బండి దాదా
- ప్రభాత్ అనే పేరుతో ప్రెస్టమ్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు
- ఆర్ఎస్‌యూ టు సికాస కార్యదర్శి.. కోల్‌బెల్ట్ నుంచి దండకారణ్యం వరకు
- అనారోగ్యంతో లొంగుబాటు ▪ 45ఏళ్ల ఉద్యమ ప్రస్థానానికి స్వస్తి..
- జనజీవన స్రవంతిలోకి బండి ప్రకాశ్ ▪ 'బండి' స్వగ్రామం మందమర్రి

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మావోయిస్టు అనుబంధ సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) నాయకుడు బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ మంగళ వారం హైదరాబాద్‌లో రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. మావో యిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, నేషనల్ పార్క్ ఏరియా ఆర్గనైజర్‌గా కీలక బాధ్యతలు నిర్వహించిన ప్రకాష్ సుమారు 45 ఏళ్లుగా మావోయిస్టు పార్టీలో వివిధ హోదాల్లో పనిచేశారు. కగార్ ఆపరేషన్‌కు తోడు దండకారణ్యంలో ఉద్యమం బల హీనపడగా, 45ఏళ్ల సుదీర్ఘ పోరుబాటను వీడి డీజీపీ సమక్షంలో లొంగిపోయారు.

**ఇదీ బండి 'దాదా' ప్రకాష్ ప్రస్థానం...**

మావోయిస్టు నాయకుడు బండి ప్రకాష్ జిల్లాలోని మందమర్రి పట్టణానికి చెందిన సింగరేణి ఉద్యోగి అయిన బండి రామారావు, అమృతమ్మ ల రెండవ కుమారుడు. 1982 – 84 మధ్య అప్పటి పీపుల్స్ వార్ అనుబంద విద్యార్థి విభాగమైన రాడికల్ స్టూడెంట్ యూనియన్ (ఆర్ఎస్యు) లో చురుకుగా పాల్గొని, సికాస ఆవిర్భావం తరువాత మిలిటెంట్‌గా పనిచేశారు. 1984లో మందమర్రిలో జరిగిన ఏఐ టియుసి నాయకుడు విటి అబ్రహం హత్య కేసులో అరెస్ట్ అయిన ప్రకాష్ ఆది లాబాద్ సబ్ జైలుకు తరలించగా, అక్కడ నాటి పీపుల్స్‌వార్ ముఖ్య నేతలైన నల్లా ఆదిరెడ్డి, మహమ్మద్ హస్సేన్, ముంజ రత్నయ్య గౌడ్ లతో పరిచయం ఏర్పడి, వారితో కలిసి ఆదిలాబాద్ సబ్ జైలు గోడలను బద్దలుకొట్టి, తుపాకులతో సహా చాకచక్యంగా తప్పించుకున్నారు. అప్పట్లో ఈ ఘటన పెద్ద సంచలనం సృష్టించింది. ఆ తరువాత అంచలంచలుగా మావోయిస్టు పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ పోలీసులకు మోస్ట్ వాంటెడ్ జాబితాలో చేరాడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంతో 2004లో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల సమయంలో కీలకంగా వ్యవహరించారు. చర్చలు విఫలమైన అనంతరం వనం బాట పట్టారు. గత 20 ఏళ్లుగా బండి ప్రకాష్ మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీలో అత్యంత కీలక పాత్ర పోషించారు. నేషనల్ పార్క్ ఏరియా ఛత్తీస్‌గఢ్, బస్తర్ దండకారణ్యంలో మావోయిస్టు పార్టీ ఆర్గనైజర్‌గా అత్యంత కీలక బాధ్యతలు నిర్వర్తించాడు. సింగరేణి కార్మిక సమాఖ్య పేరుతో మావోయిస్టు అనుబంధ సంఘాన్ని అంచలంచెలుగా విస్తరించడంలో కీలక పాత్ర పోషించారు. ఇప్పటి వరకు అనేక ఎన్కౌంటర్‌ల నుండి తృటిలో తప్పించుకున్నాడు. ప్రస్తుతం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, సికాస కార్యదర్శిగా, దండకారణ్యం ఆర్గనైజర్‌గా పని చేస్తున్న బండిప్రకాష్ అనారోగ్య సమస్యలతో లొంగిపోయినట్లు సమాచారం.



### ఆదిలాబాద్ జిల్లా వాసికి

## ఐపీఎస్ హోదా

### ప్రకటించిన కేంద్ర హెూంశాఖ

**ఆదిలాబాద్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

కేంద్ర హెూంశాఖ నిన్న నలుగురు పోలీస్ అధికారులకు ఐపీఎస్ హెూదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన వారిలో ఒకరు ఆదిలాబాద్ వాసి ఉన్నారు. ఆదిలాబాద్‌లోని ఓల్డ్ హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన శ్రీనివాస్ ప్రస్తుతం వరంగల్ కమిషనరేట్ లో డీసీపీగా పని చేస్తున్నారు. గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఆయన సెక్యూరిటీ విభాగంలో సైతం పని చేశారు. శ్రీనివాస్‌కు ఐపీఎస్‌గా హోదా కల్పించడంతో ఆయనకు పలువు శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు పీఆర్టీయూ సమావేశం

**నిర్మల్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

పీఆర్టీయూ జిల్లా సర్వసభ్య స మావేశం బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు నరేంద్రబాబు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ప్రారంభమ య్యే ఈ సమావేశానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు దామోద ర్రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

**లక్ష్మణచాంద, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత అని సీనియర్ సివిల్ జడ్జి రాధిక పేర్కొ న్నారు. మండలంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో పొట్టపల్లి(కె) గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో గ్రామస్తులకు బాల్య వివాహాల నిరోధక చట్టం, వివిధ రకాల రెవెన్యూ చట్టాలపై అవగాహన కల్పించారు. రైతులు రెవెన్యూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అలాగే భూసమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని కేజీబీవీని సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడారు. ప్రతీ విద్యార్థి చదువుతోపాటు




ఆటల్లోనూ ముందుండాలన్నారు. న్యాయవాదులు రాజలింగం, లింగాగౌడ్, సిరాజ్, ఎంపీడీవో రాధ, ఎంపీ వో నసీరుద్దీన్, ఎస్సో సవిత, పంచాయతీ కార్యదర్శి ప్రియాంక పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఛట్ పూజలు

**కాగజ్‌నగర్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్పీఎం మైదానంలో ఉత్తర భారతీయులు ప్రతి ఏటా కార్తీక మాసంలో నిర్వహించే ఛట్ పూజలు మంగళవారం ముగిశాయి. ప్రతి ఏటా కార్తీక మాసంలో నిర్వహించే ఛట్ పూజా కార్యక్రమంలో ఉత్తర భారతీయులు అత్యంత నిష్ఠతో సూర్యభగవానునికి పూజలు చేసి,నీటిలో ఉండి సూర్యభగవానుని ప్రార్థిస్తారు. ఈ సందర్భంగా మంగళవారం వేకు జామున ఎస్పిఎం క్రీడా మైదానం కొలనులో నిలబడి పూజలు చేశారు. సూర్యుడు ఉదయించిన



తర్వాత నైవేద్యాలు సమర్పించారు. అనంతరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు, ఎస్పీఎం ప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలి

### 20 శాతం తేమ ఉన్నా కోనాలని కేంద్రాన్ని కోరాం

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు

### కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

**మంచిర్యాల, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

మొంథా తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. 'రైతు నేస్తం' కార్యక్రమంలో భాగంగా మంత్రి తుమ్మల మంగళవారం సచివాలయం నుంచి ఖమ్మం, మంచిర్యాల, కామారెడ్డి, నల్లగొండ, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ రైతులతో మాట్లాడారు. వారి సందేహాలు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. పత్తి తేమ శాతం 20 వరకు ఉన్నప్పటికీ కొనుగోలు చేయాలని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్‌కు విజ్ఞప్తి చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సీసీఐ ద్వారా 318 జిన్నింగ్ మిల్లులు నోటిఫై చేసి పత్తి కొనుగోళ్లకు ప్రారంభించామని తెలిపారు. కాగా, సోమవారం 72 జిన్నింగ్ మిల్లులలో 784 మంది రైతులకు చెందిన 1,623 మెట్రిక్ టన్నుల పత్తి కొన్నామని తెలిపారు. పత్తి క్వింటాలు మద్దతు ధర రూ. 8,110 చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. 'కపాస్ కిసాన్' యాప్‌లో పత్తి రైతులు నమోదు చేసుకుని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించాలన్నారు. పత్తి కొనుగోళ్లలో సమస్యలంటే రైతులు టోల్ ఫ్రీ నెంబర్ 1800 599 5779కు సంప్రదించాలని సూచించారు. సోయాబీన్ కొనుగోళ్లు కూడా మంగళవారం నుంచే ప్రారంభమయ్యాయని, ప్రైస్ సపోర్ట్ స్కీమ్‌లో మొక్కజొన్న, జొన్నలు చేర్చాలని సోయాపై ఉన్న పరిమితులు ఎత్తి వేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లుగా మంత్రి తుమ్మల తెలిపారు.

## రక్తదానం చేసి ప్రాణాదాతలుగా నిలవాలి

### ఏఎస్పీ చిత్తరంజన్

**ఆసిఫాబాద్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

రక్తదానం చేసి ప్రాణాదాత లుగా నిలవాలని ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం కెరమెరి పోలిస్ స్టేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఇందులో వివిధ గ్రామాల చెందిన యువకులతో పోలిస్ సిబ్బంది 71 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడారు దేశంలో జరుగుతున్న అనేక రోడ్డు ప్రమాదాల్లో ఏదో ఒకచోట సకాలంలో రక్తం లభించ. జనాలు ప్రాణాలు కోల్పోతున్నారని గుర్తు చేశారు. ఇలాంటి సేవ కార్య క్రమాలతో సమాజంలో మానవతా విలువలను పెంపొంది స్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ. ఎస్ఐ మధుకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వాంకిడి పోలిస్ ఆధ్వర్యంలో జడ్పీ స్కూల్ లో విద్యార్థు లకు వ్యాసరచన పోటీలు నిర్వహించి. మాదకద్రవ్యాల పై ఎస్ఐ మహేందర్ అవగాహన కల్పించారు. పోటీల్లో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## బీసీ హాస్టల్ వార్డెన్ సస్పెన్షన్

**ఖానాపూర్, అక్టోబర్ 28 (ప్రభాత సమాచారం)**

మండలంలోని మస్కాపూర్ బీసీ బాలుర హాస్టల్ వార్డెన్పై సస్పెన్షన్ వేటు పడింది. ఇటీవల వసతిగృహంలోని పలువురు సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థిని లైంగికంగా వేధించిన విషయమై ఉన్నతాధి కారుల ఆదేశాలతో బీసీ సంక్షేమ శాఖ, ఇతర శాఖల అధికారులు విచారణ చేపట్టారు. విచారణ నివేదిక ఆధారంగా వార్డెన్ పర్యవేక్షణ లోపంతో సస్పెన్షన్ చేశారు. జిల్లాలోని ఇతర బీసీ వసతిగృహాల అధికారులు అందరూ స్థానికంగా ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా అధికారులు కోరుతున్నారు.